ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 16, ఫిబ్రవరి 2026 16 పేజీలు



## పేట తొలి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా

# శశికళ..?




- తంతు లాంఛనప్రాయమే.. నేడు ప్రమాణ స్వీకారం
- కొలువు తీరనున్న పాలకమండలి
- వైస్ ఛైర్మెన్ ఎంపికా ఈరోజే..
- ఆథరైజ్డ్ పర్సన్‌గా ఎస్‌డిసి
- ప్రక్రియ యావత్తూ స్థానిక కార్యాలయంలోనే
- మీడియాకి ప్రత్యేక ఏర్పాట్లు
- కోఆప్షన్ సభ్యుల కోసం మరో నాల్గురోజుల గడువు

2లో

అశ్వారావుపేట/ప్రభాతవార్త సీనియర్ రాష్ట్రస్థాయి నాయకులు జూపల్లి రమేష్ సతీమణి శశికళ ఈరోజు అశ్వారావుపేట తొలి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా పదవీ ప్రమాణం స్వీకరించనున్నారు. ఎంపికైన మెజారిటీ సభ్యులు మూజువాణి ఓటు ద్వారా ఎన్నుకుంటారు కాబట్టి శశికళ అభ్యర్థిత్వం లాంఛనప్రాయమే.

పోతే.,వైస్ ఛైర్మెన్ పదవి విషయంలోనూ బహుశా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. దీన్ని కూడా జూపల్లి రమేష్ స్వీకరిస్తేనే న్యాయం జరుగుతుం దంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ ఏకగ్రీవంగా బల వంతం చేస్తుండటం గమనార్హం. ఈయన 13 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన విషయం విదితమే. అందువల్ల సభ్యులంతా ముక్తకంఠంతో బలపరుస్తున్నారు.



క్యాంపులు నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయాలకు రానున్న కౌన్సిలర్లు...

## నేడే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల

# ఎన్నిక..

2లో



- చైర్మన్ల ఎంపిక ఇక లాంఛనమే..
- సీల్డ్ కవర్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ల పేర్లు
- ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్‌కు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు...

ప్రభాతవార్త ప్రతినిధి ఖమ్మం : మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు జరగనుంది. ముందుగా గెలుపొందిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో ప్రమాణ స్వీకారం చేస్తారు.ఆ తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్,డిప్యూటీ మేయర్ పదవులు ఎంపిక కోసం షెడ్యూల్ ప్రకటించి నామినేషన్లు స్వీకరిస్తారు. దీనిలో సింగిల్ నామినేషన్ వస్తే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు ఒకవేళ ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వస్తే చేతులు ఎత్తడం ద్వారా చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకునే ప్రక్రియను చేపడతారు. ఖమ్మం జిల్లాలోని 5 మున్సిపాలిటీలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 2 మున్సిపాలిటీలకు చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకుంటారు అదేవిధంగా ఒక కార్పొరేషన్‌కు మేయర్ డిప్యూటీ మేయర్లను కూడా ఎన్నుకోవడం జరుగుతుంది.

# మైరా మురిపెంలో..





ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం : మహా శివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆది వారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామి వారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగి తేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంచ భంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

- పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు
- ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యటన
- తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు..
- వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం

2లో

## కోటి లింగాల సాక్షిగా..

# నిధుల మాయాజాలం?



2లో

"దేవుడి సొమ్ము మింగిదేవరూ హుండీ ఆదాయం ఎటు పోతుందో? అధికారుల మోనం వెనుక మర్మమేమిటి?

# ఉత్కంఠకు తెర...

2లో

- కొలువు దీరనున్న కొత్త పాలకవర్గం...
- నేడే మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక...
- ప్రమాణస్వీకారం చేయనున్న కార్పొరేటర్లు...

కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఇన్ని రోజులుగా కార్పొరేషన్ మీరెవరు ఎవరు అనే ఉత్కంఠతకు తెరపడనుంది. ఇంకా కొన్ని గంటల్లో కొత్తగూడెం మేయర్ ఎవరు అనేది రివిల్ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ లోని మొత్తం 60 డివిజన్లకు ఈనెల 11వ తేదీన పోలింగ్ జరిగింది. 13వ తేదీన ఓట్లు లెక్కింపు నిర్వహించారు.

# మైరా మురిపెంలో..

### పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు

### ముక్కంటి సన్నిధిలో ఆధ్యాత్మిక పర్యట

### తీర్థాల, కూసుమంచి, బెండాలపాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలు.. వేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆది వారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామి వారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగి తేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంచ భంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

### తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులు

మంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో





పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

### బెండాలపాడు వీరభద్రుడికి నీరాజనం

పర్యటనలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడులోని పల్లెర్లబావి శ్రీ వీరభద్రస్వామి వారిని మంత్రి దంపతులు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి దంపతులతో పాటు చిన్నారి మైరాకు అర్చకులు ఆత్మీయ స్వాగతం పలికారు. వీరభద్రుడి సన్నిధిలో భక్తిప్రపత్తులతో నిర్వహించిన విశేష పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలం గాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకు న్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే మున్సిపల్

# చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక....

మొదటి పేజీ తరువాయి

### చైర్మన్ మేయర్ల ఎన్నిక లాంఛనమే......

ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. దీంతో ఈ ఐదు మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్లు ఆ పార్టీకి చెందిన వారే ఎన్నిక కావడం జరుగుతుంది, ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నాయకులు చైర్మన్గా ఎవరు వైస్ చైర్మన్గా ఎవరు అనేది నిర్ణయించి నట్లుగా ప్రచారం జరుగుతుంది. కాగా ఆయా మున్సిపాలిటీల లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక క్యాంపులకు తరలించారు. వారంతా నేరుగా సోమవారం మధ్యాహ్నం 11:30 గంటల వరకు ఆయా మున్సిపాలిటీ కార్యాలయాలకు చేరుకుంటారు. ఆ తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లను హైదరాబాదు నుండి కాంగ్రెస్కు చెందిన ప్రత్యేక దూతల ద్వారా చైర్మన్ పేర్లను సీల్డ్ కవర్లో ఆయా మున్సి పాలిటీలకు పంపిస్తారని సమాచారం. సంబంధిత వ్యక్తుల పేర్లు చదివిన వెంటనే ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చేతులు ఎత్తి అంగీకారం తెలపడం ద్వారా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ముగుస్తుంది. ఈ కార్యక్రమం మొత్తం లాంచనమేనని పలు నాయకులు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఎవరు చైర్మన్ అవుతారు? ఎవరు డిప్యూటీ చైర్మన్ అవుతారనే విషయంలో కొంత స్పష్టత ఉన్నప్పటికీ అధికారికంగా పేర్లు వెల్లడి కాకపోవడంతో కొంత అయోమయం నెలకొంది.. మెజారిటీ కౌన్సిలర్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం ద్వారా అగ్ర నాయకులు చెప్పిన వారే చైర్మన్ అవుతారని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి భిన్న అభిప్రాయాలు లేవని పలువురు పేర్కొంటున్నారు.

### ఏదులాపురం మున్సిపల్ చైర్మన్గా తొలి మహిళ ఎవరు?

ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ పీఠంపై కూర్చొనే మహిళా ఎవరు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ ఎస్సీ మహిళకు రిజర్వేషన్ అయింది. అయితే ఈ మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 24 వార్డులను గెలవడం జరిగింది. వీటిలో నాలుగు వార్డులు ఎస్సీ మహిళలుకు రిజర్వేషన్ కావడం ఆ అభ్యర్థులందరూ గెలవడంతో చైర్మన్ స్థానానికి ఎక్కువ పోటీ నెలకొంది. అయినప్పటికీ ఉన్నత విద్యావంతురాలు, మృదుస్వభావి, స్నేహశీలి అయిన 23వ డివిజన్ కౌన్సిలర్ గా గెలుచిన తోకబత్తిని అనితకు చైర్మన్ గా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు ఆమెకే ఉన్నాయని ప్రచారం జరుగుతుంది. ఆమె ఎన్నిక



లాంఛనప్రాయమేనని అభిప్రాయం నెలకొంది. అయితే చైర్మన్ ఎస్సీ మహిళా కావడం వలన వైస్ చైర్మన్ గా ఓసీ వర్గానికి చెందినవారికి అవకాశం ఇస్తారని ప్రచారము ఉంది. వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన తెల్దారుపల్లి 14 వ డివిజన్ కౌన్సిలర్ గా గెలిచిన తమ్మినేని నవీన్ కు అవకాశం దక్కుతుందని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా మరికొన్ని గంటల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరనేది తెలుస్తుంది అదేవిధంగా మధిర మున్సిపల్ చైర్మన్గా జనరల్ మహిళ కు రిజర్వేషన్ కావడంతో అక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన ముగ్గురు జనరల్ అభ్యర్థులు పోటీపడుతున్నట్లు తెలుస్తుంది అయితే వీరిలో ప్రధానంగా వేమిరెడ్డి లక్ష్మి తులసికి చైర్మన్గా నియమించే అవకాశం ఉన్నట్లు పలు అభిప్రాయ పడుతున్నారు. వైరా మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ కావడం వలన ఆ మున్సిపాలిటీలో 3 వ వార్డు నుండి గెలుపొందిన బొర్రా ఉమాదేవి చైర్మన్ అవుతారని ప్రచారం జరుగుతుంది. ఆమె సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొర్రా రాజశేఖర్ సతీమణి కావడం, ఆమెకు పొంగిలేటి ఆశీస్సులు ఉన్నందున ఆమెనే చైర్మన్ అవుతారని ప్రచారం జరుగుతుంది.. సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ కావడంతో అక్కడ తోట సుజలా రాణి పేరు వినిపిస్తుంది. కల్లూరు తొలి మున్సిపల్ చైర్మన్ స్థానం ఎస్టీ జనరల్ కు రిజర్వేషన్ అయినందున అక్కడ ధరావత్ మోహన్ నాయక్ పేరు వినిపిస్తుంది.

# పేట తొలి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా శశికళ ?

మొదటి పేజీ తరువాయి

ఈ అనూహ్య పర్యవసానంతో జూపల్లికీ ఈ పదవి తప్పేలా కనిపించడం లేదు. కాకపోతే ఎంపిక ప్రక్రియ పూర్తయ్యేదాకా ఇవన్నీ ప్రచారంగానే ఉంటాయి. తొలుత ఈ వేడుకని శ్రీశ్రీకళ్యాణ మండపంలో నిర్వహించాలని అనుకున్నారు. ఎందుకంటే ప్రమాణస్వీకారానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున జూపల్లి అభిమానులూ., కాంగ్రెస్ శ్రేణులూ హాజరుకానున్నందున పైన చెప్పినట్లుగా ప్లాన్ చేశారు. ఐతే చివరి నిముషంలో ఇది వాయిదా పడింది. ప్రొటోకాల్‌కి అనుగుణంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మాత్రమే ఎంపిక, ఆపై ఓత్ చేపట్టాల్సి ఉన్నందున ఇలా మారింది. ఆ తర్వాత మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి వచ్చిన తరువాత ఎలాగూ అంగరంగవైభవంగా అనుకున్న వేడుక ఉంటుందని జూపల్లి సన్నిహితులు ప్రభాతవార్తకు చెప్పారు.

### క్యాంపు నుంచి నేరుగా ఎన్నిక వేదికకు

కాంగ్రెస్ నుంచి ఎన్నికైన 17మంది వార్డు సభ్యులూ 13 వ తేదీన కౌంటింగ్ పూర్తికాగానే క్యాంపుకు తరలివెళ్లిపోయారు. తిరుగులేని మెజారిటీ ఉన్నప్పటికీ అనేక సాంకేతిక కారణాలరీత్యా రహస్య ప్రదేశానికి వెళ్ళాల్సి వచ్చినట్లు తెలుస్తున్నది. ప్రత్యేక బస్‌లో వెళ్ళిన వీరంతా ఉదయం 10 గంటల కల్లా ఎన్నిక జరుగనున్న స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంటారు.

### చైర్‌పర్సన్ ఎంపిక విధానం



చైర్‌పర్సన్ వైస్ చైర్మెన్ ల ఎంపిక విధానం ఈవిధంగా ఉంటుంది. పర్సన్ ఆథరైజ్ బైడిస్ట్రిక్ట్ కలెక్టర్ (పిఎడిసి) అశ్వారావుపేట ఎన్నిక., అలానే సభ్యుల ప్రమాణ స్వీకారానికి గానూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఎక్విజేషన్) ని అబ్జర్వర్ గా నియమించారు. ఆయన నేతృత్వంలోనే తంతు యావత్తూ పూర్తవుతుంది. తొలుత ఎనెక్సర్1 ఎనెక్సర్2 ల ద్వారా పార్టీల విప్ ల ను ఎన్నుకోవడం, ఆపై వారిద్వారా ఆయా పార్టీల సభ్యులకు విప్ జారీ చేస్తే ఎంపిక ప్రక్రియ మొదలవుతుంది. ఆపైన ఉదయం 11 గంటలకు సభ్యుల పదవీ ప్రమాణస్వీకారమయ్యాక, 11.30 నిముషాలకు విప్ జారీ ద్వారా ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటవుతుంది. ఫారం ఎ, ఫారం బి ల్లో ముందుగా అంటే 15 వ తేదీ ఆదివారం నాడే ప్రొసీడింగ్ డే నిర్ధారింపబడి, అలానే ఫారం బి ద్వారా 16వ తేదీ ఉదయం 10 గంటలకు డేఆఫ్ స్పెషల్‌మీటింగ్‌గా ప్రకటింపబడుతుంది. ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్‌ల ఎంపిక మధ్యాహ్నం 12.30 కి ఉంటుంది. ఒకవేళ ఓటింగ్ అవసరమయ్యే ఏదేని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రం స్థానిక శాసనసభ్యులు 12 వ ఓటుగా ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో తన ఓటుని వినియో గించుకునే వీలుంది. పిఎడిసి లేదా అబ్జర్వర్ మాత్రమే డయాస్‌మీద కూర్చుంటారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సభ్యులంతా ఒక కంపార్ట్‌మెంట్, ఇండిపెండెంట్ సభ్యులు మరో కంపార్ట్‌మెంట్‌లోనూ వారి పేర్ల సీరియల్ (ఆల్ఫాబెట్) ఆధారంగా సీటింగ్ సమకూరుస్తారు. మీడియాకి మాత్రం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని షెడ్యూల్లో పొందుపరిచారు. కార్యక్రమమంతా అందరికీ స్పష్టంగా కనిపించేలా గ్యాలరీ ఏర్పాటు అనివార్యమని అందులో స్పష్టంగా చెప్పడం గమనార్హం.

## కోటి లింగాల సాక్షిగా..

# నిధుల మాయాజాలం?

### "దేవుడి సొమ్ము మింగిదేవరూ

### హుండీ ఆదాయం ఎటు పోతుందో?

### అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?

**ఇల్లందు , ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** "ధర్మం రక్షతి రక్షితః" ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందనేది వాస్తవం. కానీ ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని పొలంపల్లి కోటిలింగాల ఆలయ విషయంలో ఈ సూక్తి మరుగున పడిపోతోందనీ స్పష్టమవుతుంది. శతాబ్దాల చరిత్ర, వేలాది మంది భక్తుల విశ్వాసం ఉన్న ఈ క్షేత్రంలో.. భక్తులు భక్తితో సమర్పించే కానుకలు ఏమవుతున్నాయన్నదే అర్థం కానీ ప్రశ్నగా మారింది. భక్తి వెల్లివిరిసే చోట పారదర్శకత లోపించడం భక్తులను కలచివేస్తోంది.

### ఆదాయం లక్షల్లో.. అభివృద్ధి శూన్యంలో?

ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుండి భక్తులు పోటెత్తుతారు. "పత్రం పుష్పం ఫలం తోయం" అని భక్తులు తమ శక్తి కొలది స్వామివారికి కానుకలు సమర్పిస్తారు. అయితే ఈ హుండీ ఆదాయం ఎక్కడికి వెళ్తోంది? ఎవరు లెక్కిస్తున్నారు? అన్నది ఇప్పటికీ మిలియన్ డాలర్ల ప్రశ్నే. ఆలయానికి వచ్చే భక్తులకు కనీసం తాగునీరు, శుభ్రమైన పరిసరాలు, సరైన రహదారి సౌకర్యం లేకపోవడం గమనార్హం. "జన సేవయే జనార్ధన సేవ" అని నమ్మి భక్తులు ఇచ్చే నిధులు, కనీసం భక్తుల సౌకర్యాలకైనా ఖర్చు కాకపోవడం శోచనీయం.

### అధికారుల ఉదాసీనత భక్తుల ఆవేదన

ఆలయం దేవదాయ శాఖ పరిధిలో ఉందా? లేక గ్రామ పంచాయతీ పర్యవేక్షణలో ఉందా? అన్న విషయంలో స్పష్టత కరువైంది.

### లెక్కలు లేని హుండీ ఆదాయం?

దశాబ్దాలుగా హుండీ తెరుస్తున్నప్పటికీ ఒక్కసారి కూడా అధికారికంగా లెక్కలను ప్రజల ముందు ఉంచిన దాఖలాలు లేవనీ తెలుస్తుంది. ఆ ఆదాయాన్ని ఎవరైనా జేబులో వేసుకుంటున్నారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

### ఆడిట్ ఏది?

ఒకవేళ పంచాయతీ పరిధిలో ఉంటే, ఆ నిధులను ఏ అభివృద్ధి పనులకు వాడారు? గ్రామ సభల్లో ఆ లెక్కలు ఎందుకు పెట్టడం లేదు? "అన్యాయార్జితం విత్తం దశవర్షాణి తిష్ఠతి" అన్యాయంగా సంపాదించిన సొమ్ము పదేళ్లకు మించి ఉండదు. దేవుడి సొమ్ము విషయంలో పారదర్శకత లేకపోతే అది పాపంగా పరిణమిస్తుందని భక్తులు హెచ్చరిస్తున్నారు.

### భక్తుల విశ్వాసంతో ఆటలాడొద్దు?

మొక్కులు తీర్చుకోవడానికి వచ్చే భక్తులు తమ కష్టార్జితాన్ని దేవుడికి సమర్పిస్తారు. ఆ నిధులు స్వామివారి సేవకు, ఆలయ అభివృద్ధికి ఖర్చు కావాలి. "దేవుడి సొమ్ము తింటే అరగదు" అని నమ్మే భక్తుల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే పాలకులు స్పందించాలనీ భక్తులు కోరుతున్నారు. పారదర్శకత లేని నిర్వహణ వల్ల పవిత్ర క్షేత్రంపై భక్తుల్లో అనుమానాలు పెరగడం విచారకరం.

### తక్షణమే విచారణ చేపట్టాలి

లింగాల ఆలయంలో జరుగుతున్న ఆదాయము పక్కదారి పడుతున్న విషయంపై ఇటు ప్రభుత్వం.. అటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోటిలింగాల ఆలయ నిధులపై ఖిస్పెషల్ ఆడిట్ఖి నిర్వహించాలని, గత కొన్నేళ్లుగా వచ్చిన ఆదాయం ఎం? ఖర్చు పెట్టింది ఎం? అనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. "సత్యం వద.. ధర్మం చర.." సత్యాన్ని పలకండి, ధర్మాన్ని ఆచరించండి. ఆలయ నిర్వహణలో నిజాయితీని ప్రదర్శించి, భక్తుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. లేనిపక్షంలో భక్తుల ఆగ్రహం పోరాటంగా మారే ప్రమాదం లేకపోలేదు.

# శంభో శంకర..హర హర మహాదేవా అంటూ మారు మ్రోగిన శైవ క్షేత్రాలు

## ఘనంగా ఏన్కూరు మండలంలో మహా శివరాత్రి వేడుకలు

## .వైభవంగా శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం.

*ఏన్కూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*

మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ.ఇది శివ..పా ర్వతుల వివాహం జరిగిన రోజు.ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసిన రో జు..హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా..మండలంలోని శివాలయా లు భక్తులతో కిటకిట లాడినాయి.హరహర మహాదేవా..శంభో శంకర అంటూ శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారు మ్రోగినాయి.స్వస్తిశ్రీ చాంద్ర మానేన శ్రీ విశ్వా వసు నామ సంవత్సర మాఘమాస బహుళ చతుర్ధశి ఆదివారం మహా శివరాత్రి పండుగను అత్యంత వైభవంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో భక్తులు జరు పుకున్నారు.భక్తులు తెల్లవారు జామునే నిద్రలేచి ఇండ్లను శుభ్ర పరచుకొని.. పుణ్యస్నానాలు ఆచరించి మండల కేంద్రంలోని సాయినగర్ లోని శ్రీ అన్నపూ ర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి శివాలయానికి తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారిని దర్శించుకొని శంభోశంకర..హర హర మహా దేవా అంటూ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు..పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు.శైవ క్షేత్రాలలో ఆది దేవుడికి తెల్లవారు జామున సుప్రభాత సేవతోప్రా రంభమై విఘ్నేశ్వర పూజా..పుణ్యా:వాచనం.. దీక్షాధారణ..పంచగవ్య ప్రాసన ఆరాధన..అర్చనల..నివేదన..విశేష దీపారా ధన తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు.స్వామి వారికి పాలాభిషేకం..పెరుగుభిషేకం..చందనాభిషేకం..విభూదాభిషేకం..తేనెభిషేకం తోపాటు 21రకాల పండ్ల రసాలతో..18 రకాల సుగంధ ద్రవ్యములతో అభిషే కాలు తోపాటు లక్ష బిల్వార్చన..మారేడు దళాలతో పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం ప్రాంగణంలో శివోహం..శివోహం అంటూ అగ్ని ప్రతి ష్టాపన..భక్తుల మధ్య స్వామి వారి రుద్రహోమం..పూర్ణాహుతి శాస్త్రోక్తంగా అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు.భక్తులు హోమం ముందు కూ ర్చుని ఓం నమశ్శివాయ అంటు శివారాధన చేశారు.శివాలయం అర్చకులు మేడూరి కిరణ్ కుమార్..మేడూరి కిషోర్ కుమార్ శివుడు జీవిత గాథను భక్తు లకు వివరించారు.అదే విధముగా మండల పరిధిలోని బురదరాఘవపురం గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి బ్రిటిష్ కాలంనాటి పురాతన శివాలయం లో..నూకలంపాడు గ్రామంలో ఉన్న శివాలయంలో కూడా చుట్టు పక్కల గ్రా మాలకు చెందిన భక్తులు శివనామ స్మరణ మధ్య గోత్రనామాలతో ప్రత్యేక పూ జా కార్య క్రమాలు నిర్వహించారు.భక్తులు ఎంతో నియమనిష్టలతో ఉప వాస దీక్షలో భూనీ స్వామి వారి సేవలో పాల్గొని ఈశ్వరుని కృపకు పాత్రులయ్యా రు.నాచారం..తూతక్కలింగన్నపేట..గార్లఒడ్డు..హిమాంనగర్..ఏన్కూరు తది తర గ్రామాలలో ఉన్న దేవాలయాలలో కూడా మహా శివరాత్రిని పురస్కరించు కొని స్వామి వార్లకు ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు.దీంతో భక్తుల తో దేవాలయాలు అన్ని కిటకిటలాడాయి.

శివ పార్వతుల దివ్య కళ్యాణ మహోత్స వం.

మండల కేంద్రమైన ఏనుకూరులోని శ్రీ సాయినగర్ లోని..శ్రీ అన్నపూర్ణ సమే త కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో రాత్రి గం:7:45 నిమిషాలకు శివ పా ర్వతుల సద్యస్కాల దివ్య కళ్యాణ మహోత్స వాన్ని అర్చకులు మేడూరి కిర ణ్ కుమార్.. కిషోర్ కుమార్ వేదమంత్రాల నడుమ..మేళా తాళాలతో..మం గళ వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా జరిపారు.మహా శివరాత్రి పం డుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూ జ కార్యక్రమాలు నిర్వహించారు.అదే విధంగా బురదరాఘవాపురం శివాల యం ప్రాంగణంలో..ఏన్కూరులోని శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం ప్రాంగణంలో..నూకలంపాడు శివాలయం ప్రాంగణంలో అ ర్చకులు శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని కనుల పండుగ వైభవంగా నిర్వహించారు.హర హర మహాదేవ..అంటు భక్తులు ముక్కంటి సేవలో తరిం చారు.ఈకార్యక్రమంలో శివాలయం వ్యవస్థాపకులు..శిరిడి సాయిబాబా మం దిర వ్యవ స్థాపకులు..శివాలయం నూతన కమిటీ చైర్మన్ వేముల రమేష్ బా బు,వైస్ చైర్మన్లు,జనరల్ సెక్రటరీలు,సెక్రటరీలు ,కోశాధికారి,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,కార్యవర్గ సభ్యులు,బురదరాఘవపురం శివాలయం కమిటీ సభ్యులు,పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం కమిటీసభ్యులు,నూకా లంపాడు శివాలయం కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో మారుమ్రోగిన సోమలింగేశ్వర దేవాలయం

*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో ఉన్న సోమలింగేశ్వర స్వామి దేవాలయం శివనామ స్మరణతో మారుమ్రోగింది. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, హారతి కర్పూరం అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త పులి నారాయణరావు, ఆలయ గౌరవ అధ్యక్షులు గుర్రం నాగేశ్వరరావు, ఆలయ చైర్మన్ బాసాటి వెంకట కృష్ణ, వైస్‌చైర్మన్ విలాసాగరం వెంకటేశ్వర్లు, కోశాధికారి ముకుందరావు, కార్యదర్శి విలాసాగరం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఏడిఈ సతీష్, కరణం గాంధి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, వజ్రాల ప్రతాపరెడ్డి, ముదిగొండ్ల నాగభూషణం, కార్యవర్గ సభ్యులు ఆవుల శ్రీను, పాలెపు పుల్లయ్య, కోలా శ్రీనివాసరావు, విలాసాగరం కృష్ణారావు, గుడిపూడి నరసింహారావు, గుడిపూడి పుల్లారావు, తోకల శేషయ్య, పెండెం కృష్ణ, తోకల శ్రీను, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నారుగూడెం ఎస్సీ కాలనీలో ఇళ్ళలోకి సాగర్ నీరు

*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం ఎస్సీ కాలనీలో సిరిపురం మేజర్‌కు వచ్చే సాగర్ నీరు కాలువ పక్కన ఉన్న ఇళ్ళలోకి చేరడంతో కాలనీ వాసులు లబోదిబోమంటూ గుండెలు బాదుకున్నారు. గ్రామం నడి మధ్యలో ఏన్కూరు మెయిన్ కెనాల్ నుండి సిరిపురం మేజర్ కాలువ ఉండగా ఒక్కసారే కాలువలోకి నీరు వరదలా రావడంతో ఇళ్ళలోకి ప్రవేశించాయి. అసలే దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సాగర్ నీరు ఇళ్ళలోకి చేరడంతో అరగంట పాటు ఉక్కిరి బిక్కిరయ్యారు. ఈ విషయమై స్థానిక విలేకర్లు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించగా వారు కూడా స్పందించడంతో టిప్పర్ల ద్వారా మట్టిని తరలించి కాలువపై పోయడంతో వరదను నివారించడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరారు.








# శివుని విగ్రహం పై నేరుగా సూర్యకిరణాలు

## పరవశించిన భక్తులు

*కామేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త:*



మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం సుప్రభాత సేవ చేస్తున్న సమయంలో శివలింగంపై,విగ్రహాలపై సూర్యకిరణాలు నేరుగా పడటంతో భక్తులు ఆనంద పరవశం చెందారు.ఈ సంఘటన కామేపల్లిలోని గురు మందిరంలో ఆదివారం చోటు చేసుకుంది.మందిరం లోఉన్న శివునికి ఉదయాన్నే అభిషేకాలు ప్రారంభయ్యాయి.ఈ సందర్భంగా శివుని పై సూర్య కిరణాలు ప్రసరించాయి.అక్కడే ఉన్న అనేకమంది భక్తులు పరవశించి ఓం నమశ్శివాయ హర హర మహాదేవ అంటూ తన్మయులయ్యారు.

# నిజాయితీకి పట్టాభిషేకం

## ప్రజా యోధుడు గుమ్మడి నరసయ్య కి గౌరవ డాక్టరేట్ రావడం గర్వకారణం

## పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్

*కామేపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాత వార్త:*

నిస్వార్థ ప్రజా సేవకు నిలువుటద్దం, ఐదు పర్యాయాలు ఇల్లెందు శాసనసభ్యునిగా పనిచేసిన ప్రజా యోధుడు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య కి చెన్నైలోని ఖిగ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీఖి గౌరవ డాక్టరేట్



ప్రకటించడం పట్ల ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. గుమ్మడి నరసయ్య కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్.వి.రాకేష్ మాట్లాడుతూ.. "గుమ్మడి నరసయ్య నేటి యువతకు నిజమైన ఆదర్శం. పదవులు రావచ్చు.. పోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతం అని ఆయన నిరూపించారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, నేటికీ ఒక సామాన్య రైతులా, సామాన్య ప్రయాణికుడిలా జీవిస్తున్న ఆయన జీవనశైలి నేటి తరానికి ఒక గొప్ప పాఠం. నరసయ్య ను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాలలో నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో ఉండాలని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని" ఆయన పిలుపునిచ్చారు. ఆడంబరాలకు దూరంగా, పీడిత ప్రజల పక్షాన నిలబడే నరసయ్య నిజమైన ప్రజా ప్రతినిధి.రాజకీయాల్లో విలువలు తగ్గుతున్న కాలంలో, నిబద్ధతతో ఎలా ఉండాలో ఆయనను చూసి నేర్చుకోవాలి. ప్రజలే ప్రాణంగా, అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఆయనకు ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఆ పురస్కారానికే గౌరవం తెచ్చిపెట్టింది.నరసయ్య మరిన్ని విజయాలు అందుకోవాలని, ఆయన మార్గదర్శకత్వంలో ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షి స్తూ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ శ్రేణుల తరపున, పి.వై.ఎల్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాకేష్ పేర్కొన్నారు.

# తీర్థాల జాతరకు భారీగా తరలివెళ్లిన భక్తులు

*కామేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీసంగమేశ్వరస్వామి వారి జాత రకు కామేపల్లి మండలం నుండి భక్తులు ఆదివారం భారీగా తరలివెళ్లారు.వివిధ వాహనాల్లో ప్రత్యేకంగా కుటుంబసమేతం గా తరలివెళ్లి అక్కడ పూజలు నిర్వహిం చుకున్నారు.మొక్కులు కూడా చెల్లించుకు న్నారు.గిరిజనులు సాంప్రదాయ దుస్తుల తో జాతరకు



తరలివెళ్లటం జరిగింది.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జాతరకు గణనీయంగా భక్తులు తరలివెళ్లి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జ రిగింది.

# గోదావరి నదిహారతి కార్యం.. ఎంతో విశేషం


**- కాశీ తరహాలో విశిష్టత చాటు చెప్పాలన్నదే సంకల్పం**

**- భద్రాద్రి దేవస్థానం ఈవో దామోదర్ రావు**



**భద్రాచలం ప్రభాతవార్త :**

దేవతలు తేజస్స్వరూపులని, వాళ్ళవి తేజోమయ దేహాలని, అందువల్ల వారికి హారతి రూపంలో తేజస్సుని సమర్పించడం ఎంతో ప్రీతికరమని,గంగానది గంగామాత దేవత కాబట్టి ఆమెకు గంగా హారతి ఇచ్చే సంప్రదాయం కాశీ క్షేత్రంలో విశేషంగా ఉందనీ, అదే పద్ధతిలో గోదావరీమాత కూడా దేవతా స్వరూపిణి కాబట్టి ఆమెకు కూడా హారతి రూపంలో విశిష్ట సేవను అందించాలని సంకల్పించడం ప్రశంసించదగ్గ విషయమని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదిహారతి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షి ణాయోధ్య భద్రాద్రి యందు ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడు కొలువై ఉన్న ఆభద్రాద్రి యందలి గోదావరికి హారతి ఇవ్వటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారి పుణ్య భాగ్యం అనంతమని,అటువంటి మహత్తర హారతి శివరాత్రితో కలిసి రావటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారికి అదృష్టం వర్ణింప లేనిదని, శివరాత్రి, నిత్య శివరాత్రి, పక్షశివరాత్రి ,మాస శివరాత్రి, మహాశివరాత్రి అని నాలుగు విధాలుగా ఉంటుందని, అందులో జన్మకో శివరాత్రి అనిపించుకునే మహాశివరాత్రి నాటి మహాదేవుని సేవ చాలా గొప్పదని, పరమశివుని అనుగ్రహాన్ని పొందటానికి ఇంతకు మించిన అవకాశం లేదని, గౌతమ మహాముని తపశ్శక్తి వల్ల పరమశివుని జటాజూటమునుండి వెలువడినదే గౌతమి అంటే గోదావరి అని, తనను లోకమునకు అనుగ్రహించిన పరమశివుని మహాపర్వం మహాశివరాత్రి నాడు శివ పూజతో బాటు తనకు హారతి ఇస్తే గోదావరి మాత పరమానంద భరితురాలవుతుందని, అలా పరమశివుని యొక్క ,గోదావరీ మాత యొక్క, సీతారాముల యొక్క అనుగ్రహ భాగ్యాన్ని అందరూ పొందటం కోసం సమర్పించే మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని తనివి తీర వీక్షి ంచి జన్మ ధన్యం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం, అలాగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ విదేశాల నుండే కాక ఇతర జిల్లాల నుండి మరియు భద్రాచలం పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో నదిహారతి కార్యక్రమములో పాల్గొని భక్తి భావంతో ఉప్పొంగిపోతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను మరియు మహాశివరాత్రి పర్వదినానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులనే సృష్టింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణ అర్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి నోముల అనంతరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, అనిత, సాయి కిరణ్ రెడ్డి, పులుసు సత్యమ్మ, సత్తిరాజు నాగ కుమారి, సాయి ఊహశ్రీ, బిందు మాధవి, నరసింహారావు, రాణి, పవన్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెత శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం

**- భక్తిపారవశ్యంలో మునిగిపోయిన భక్తజనం**

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**



ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. భద్రాచలంలోని పవిత్రక్షేత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం లో, ఐటీడీఏ రోడ్డులోని శివాలయంలో, వెంకటేశ్వర కాలనీలోని శివాలయంలో భక్తులు బారులు తీరారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం ఓంకార నాదంతో మార్మోగి, భక్తుల రాకపోకలతో క్షణక్షణం కిటకిటలాడింది. శైవ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించేలా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**- మహాన్యాస పూర్వక రుద్రహోమాలు**

**- శివతత్త్వాన్ని చాటిన అభిషేకాలు**

పంచామృత స్నానంతో పరమేశ్వరునికి మహాభిషేకంమహాశివరాత్రి పర్వదినాన స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రహోమాలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల వేదఘోషల మధ్య పంచామృతాలతో అభిషేకం చేసి పరమేశ్వరుని కృపాకటాక్షాలు పొందేందుకు భక్తులు పూజలు చేశారు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదారలు, వివిధ ఫల,పుష్ప, మారేడు పత్రి లతో చేసిన అభిషేకం శైవభక్తికి ప్రతీకగా నిలిచింది.ఈ పర్వదినం సందర్భంగా నిర్వహించిన రుద్రహోమం విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌఖ్యాల కోసం అంకితమైంది. భక్తులు "ఓం నమః శివాయ" నామస్మరణతో పరమేశ్వరుని ధ్యానించి ఆధ్యాత్మికానందాన్ని అనుభవించారు.

**- అద్భుత అలంకరణలో మహాశివుడు**

**- భక్తులకు దివ్యదర్శనంహరి ఓం**

నామస్మరణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణంప్రత్యేక పుష్పాలంకరణలతో మహాశివుడు దివ్యంగా దర్శనమిచ్చారు. స్వామివారి అలంకరణలో ఆధ్యాత్మిక కాంతి ప్రతిఫలించి భక్తుల హృదయాలను హరిచేసింది. భక్తజనాలు భక్తిశ్రద్ధలతో క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు సమర్పించారు.ఆలయమంతా "హరి ఓం", "ఓం నమః శివాయ" నామస్మరణలతో మార్మోగి, భక్తిరసపూరిత వాతావరణం నెలకొంది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు భద్రాచలం క్షేత్ర ఆధ్యాత్మిక మహిమను మరింత చాటిచెప్పాయి.

# చిన్న అరుణచల క్షేత్రంలో పోటెత్తిన భక్తజనం

**- శివాలయంలో భక్తిశ్రద్ధలతో శివరాత్రి పూజలు**

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భక్తులు పోటెత్తారు అనేక ప్రాంతాల నుండి భక్తులు నరసాపురం గ్రామంలో ఉన్న దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు దేవాలయం పక్కనే ఉన్న అన్నదాన కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ అనే నామస్మరణతో దేవాలయ ప్రాంతం మారుమ్రోగింది.

**- పర్ణశాలలో...**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వెలసియున్న శివాలయం వద్ద శివరాత్రి పర్వదినం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారు పర్ణశాలలో వనవాసం చేసినప్పుడు కుటీరాన్ని నిర్మించుకున్నారు ఆ సమయంలో ఆ ప్రాంతంలో శివాలయాన్ని నిర్మించుకొని శ్రీ సీతారాముల వారు పూజలు నిర్వహించేవారని పురాణ గాథలు చెబుతున్నాయి ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న పర్ణశాలలో అధిక సంఖ్యలో భక్తులు శివాలయం వద్ద స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







# నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**

భద్రాచలం మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ,తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శివాలయం నందు ప్రసాదాల పంపిణీ





**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**

మహా శివరాత్రి పురస్కరించుకుని వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం లోని ఐటీడీఏ వద్ద ఉన్న శివాలయంలో భక్తులకు పులిహోర ప్రసాదంను క్లబ్ అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ చేతుల మీదుగా భక్తులకు అందించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, పట్టణ ఇన్స్పెక్టర్ స్వప్న లు శివాలయం నందు దర్శనం చేసిన అనంతరం క్లబ్ సభ్యులు అందించిన ప్రసాదాన్ని స్వీకరించి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు తెలుసుకుని క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్ బండారు కృష్ణయ్య, రీజియన్ కార్యదర్శి రేపాక సతీష్, జోన్ చైర్ పర్సన్ బచ్చు సాగర్, క్లబ్ సీనియర్ సభ్యులు తునుగుంట్ల లీలా కృష్ణ, రేపాక హరి తదితరులు పాల్గొన్నారు.

# మధిర సీటుపై కూర్చునే మహారాణి ఎవరో..

**- నిర్ణయాధికారం జిల్లా ఇన్చార్జిమంత్రికి వదిలేసిన డిప్యూటీ సీఎం..**

**- వేమిరెడ్డి లక్ష్మి తులసి పేరు ఖరారు అంటూ ప్రచారం**

**- కమ్మ సామాజిక వర్గానికి అంటూ మరో వాదన**

**- ఉత్కంఠకు తెర తీయనున్న సీల్డ్ కవర్**

మధిర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:




మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన క్రమంలో చైర్ పర్సన్ వైస్ చైర్పర్సన్ సీటుపై సందిగ్ధత నెలకొంది. మధిర మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు కావడంతో ఈ స్థానంపై కమ్మ రెడ్డి ఆర్యవైశ్య సామాజిక వర్గాలకు చెందిన నాయకులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అవకాశాల కోసం ఎదురు చూశారు. అన్ని తానై నడిపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభ్యర్థుల ఎంపిక ప్రచారం మిత్రపక్షాల తో సీట్ల అవగాహన అన్ని అంశాలు తన ఆలోచన విధానాలకు పదును పెట్టి తన మార్కు ను ప్రస్తుత ఎన్నికల్లో చూపడం తెలిసింది. మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కి తనకు అవకాశం కల్పించాలన్న ఆయన విన్నపానికి ప్రజలు సానుకూలంగా స్పందించడం ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా రావడం ద్వారా స్పష్టమైంది. ఇదిలా ఉండగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆప్తునిగా ముఖ్య అనుచరునిగా ఉన్న వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అవకాశం కల్పించే దిశగా అడుగులు పడ్డాయి అన్న వాదన నామినేషన్ల ప్రక్రియ నుండి ప్రచారం లో కొనసాగుతూ వచ్చింది. ఇదే క్రమంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాలుగోవ వార్డు అభ్యర్థి సామినేని సుజాత, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన 21 వ వార్డు కౌన్సిలర్ రంగ రూపా ల పేర్లు కూడా ప్రతిపాదనలో ఉన్నట్లు కొద్దిరోజులుగా కాంగ్రెస్ వర్గాల్లో




చర్చనీయంశంగా మారింది. అయితే పూర్తిస్థాయిలో వై నాట్ 22 అన్న రీతిలో అన్ని స్థానాల్లో గెలుపు సాధించాలన్న లక్ష ్యంతో డిప్యూటీ సీఎం తనదైన వ్యూహంతో 21 మంది అభ్యర్థుల గెలుపుకు పోలింగ్ రోజు ఆయన ఏర్పాటు చేసుకున్న పార్టీ నాయకులతో ఏర్పాటు చేసుకున్న ఇంటిలిజెన్సీ ద్వారా వచ్చిన సమాచారంతో లోపాలను దిద్ది పీఠాన్నీ కైవసం చేసుకునేందుకు చేసిన కృషి ప్రతిపక్ష పార్టీలను కూడా మెప్పించేదిగా ఉండడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రస్తుతం చివరి అంకానికి తెర తీయాల్సిన పరిస్థితిని కూడా ఆయన చాకచక్యంగా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు బదలాయించడంతో ఏం జరగబోతున్న అన్న ఉత్కంఠ కాంగ్రెస్ వర్గాల్లో నెలకొంది. ఇప్పటికే వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి ఖరారు అయిందన్న వార్తల నేపథ్యంలో ఆయన సతీమణి లక్ష్మి తులసికి చైర్పర్సన్ సీటు దక్కుతుందని పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుండగా అదే క్రమంలో బలమైన కమ్మ సామాజిక వర్గం కూడా ఈ ప్రచారాన్ని పరోక్షంగా ఖండిస్తూ సామినేని సుజాత పేరును విస్తృత ప్రచారానికి అవకాశం కల్పించడంతో మధిర మున్సిపాలిటీ లో ఇప్పటివరకు అంతర్గతంగా కొనసాగిన సామాజిక వర్గాల ఆధిపత్యం బహిర్గతం కావడం జరుగుతుంది. ఏది ఏమైనా సుదీర్ఘకాలం పార్టీకి విధేయతగా నాయకత్వ లక్షణాలతో డిప్యూటీ సీఎంకు అనుచరుడుగా కొనసాగుతున్న వేమిరెడ్డి కుటుంబానికి దక్కుతుందనే వాదన బలంగా మారింది. సోమవారం ఉదయం 11 గంటలకు సభ్యుల పదవి స్వీకార ప్రమాణం అనంతరం పార్టీ విప్ బాధ్యతలను తీసుకున్న సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ కోన ధనికుమార్ ద్వారా చైర్పర్సన్ వైస్ చైర్పర్సన్ పేర్లను సీల్డ్ కవర్లో ఉంచి ప్రకటించే అవకాశం ప్రస్తుతం నెలకొనడం గమనార్హం. మరి కొన్ని గంటల్లో నాయకుల రాజకీయ భవితవ్యానికి సుదీర్ఘ బాధ్యతల నిర్వహణకు విధేయతకు అవకాశం దక్కుతుందా లేక సామాజిక వర్గాల ఆధిపత్యానికి అధిష్టానం తలొగ్గుతుందా అనేది సీల్డ్ కవర్ సందేశం పైనే ఆధారపడి ఉంది అనేది సు స్పష్టం.

## టేకులపల్లిలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**- పలు ఆలయాలలో మార్మోగిన శివనామస్మరణం**

టేకులపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



శివ నామస్మరణతో టేకులపల్లి మండలంలోని టేకులపల్లి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో సోమలింగేశ్వర స్వామి,కొండగులబోడు గుట్టపై వెలిసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, గంగారం పంచాయతీ సిద్ధారం నందులగుట్ట అడవిలో వెలిసిన సోమలింగేశ్వరస్వామి, కొప్పురాయిలోని శ్రీస్వర్ణలింగేశ్వర మల్లన్న స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవలను ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు, మండల ప్రజలు మహా శివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ భవాని శంకర స్వామి సహిత శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం, పలు ఆలయాల్లో ఆదివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా తెల్లవారుజాము నుంచి రుద్రాభిషేకములు, వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శివాలయాలలో ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు తౌడోజు బిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి నోముల భాస్కరాచారి, ధర్మపురి శ్రీనివాసచారి, కటుకోజ్వాల సురేష్ ,ఉరిమెళ్ళ యాదాచారి, వజ్రాల పరిపూర్ణ చారి,చంద్రగిరి రాధాకృష్ణ, బౌరోజు బిక్షమయ్య, చిలకమర్రి రామకృష్ణ, నోముల భానుచందర్, పర్వతం ఉపేంద్రచారి, గజ్జెల రామ్మోహనచారి, గుంతోజు కృష్ణ , తౌడోజు వెంకన్న, వజ్రాల బ్రహ్మయ్య, గద్దోజు రమేష్, జూకంటి విరాచారి, తౌడోజు మణికంత, టేకులపల్లి బ్రహ్మం గారి దేవాలయ అర్చనలు మంతోజు పవన్ కుమార్ పాల్గొన్నారు.



## శివ నామస్మరణతో మార్మోగిన శివ క్షేత్రాలు

**- భక్తులతో పోటెత్తిన మోతెగడ్డ**

బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి15,,ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని శివ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. శివరాత్రి పర్వదిన శివాలయాలు శివ నామస్మరణతో మారుమోగాయి. మోతే పట్టి నగర్ లోని మోతే గడ్డ ఆలయానికి తెల్లవారుజాము నుండే భక్తులు క్యూ కట్టారు. పెద్ద రావి గూడెం శివాలయం ,నాగినేని ప్రోలు శివాలయం, బూర్గంపహాడ్ శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి జరిగే స్వామివారి కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం మోతే గడ్డ వీరభద్ర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండి స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. భారీ స్థాయిలో భక్తులు హాజరయ్యారు ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలో ఏర్పాట్లు అంతంతామాత్రంగా ఉండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆంధ్ర ప్రాంతమైన చింతలగూడెం, ఎటపాక నుండి భక్తులు కాలినడకన వీరభద్రుని దర్శించుకున్నారు. మండల పరిధిలోని మోతే పుష్కర ఘాటు నుండి స్వామివారి దర్శనానికి ఈ సంవత్సరం నీళ్లు ఎక్కువగా ఉండడంతో నాటు పడవల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం పరిసరాల లో మంచినీటి సౌకర్యం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం తో భక్తులు ఇబ్బందులు పడ్డారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**- పోలీసు బందోబస్తు :**

మోతే గడ్డ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాలతో సిఐలు ఎస్ఐలు కానిస్టేబుళ్ళ సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ సంవత్సరం నీళ్లు ఎక్కువగా ఉండడంతో విఐపి లతో పాటు సామాన్య భక్తులు నాటు పడవల మీదే ప్రయాణించవలసిన అవసరం ఏర్పడింది. దీంతో భక్తులు స్వయం నియంత్రణ పాటించకపోవడం పరిమితికి మించి నాటు పడవలు ఎక్కడ ంతో కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. పడవలు మునిగిపోతున్నాయి అని పదేపదే పోలీసులు హెచ్చరించిన భక్తులు ఎవరికి వారే ముందు వెళ్ళాలి అని ఆత్రుతే కనిపించింది. భక్తుల పడవ ప్రయాణంలో పరిమితికి మించి ఎక్కుతుండడంతో భక్తులు పోలీసుల మాట లెక్కచేయకుండా వ్యవహరించడం నాటు పడవల ప్రయాణాన్ని సైతం నిలిపివేశారు. భక్తుల తాకిడి పెరగడంతో మోతగడ్డకు మరో మార్గమైన ఆంధ్ర ప్రాంతం చింతలగూడెం చెన్నంపేట మీదుగా స్వామివారిని దర్శించుకోవాలని ఎస్సై మేడాప్రసాద్ భక్తుల వాహనాలను తన సిబ్బందితో దారి మళ్లించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై మేడాప్రసాద్ ముందస్తు చర్యలు చేపట్టారు. నాటు పడవల నుండి ప్రయాణించేటప్పుడు బూర్గంపహాడ్ ఎస్ఐ మేడాప్రసాద్ తన సిబ్బందితో పరిమితమైన ప్రయాణికులను ఎక్కించి సురక్షి త ప్రయాణానికి ప్రాధాన్యమిచ్చారు. అదనపు ఎస్ఐ నాగబిక్షం, లతోపాటు బెటాలియన్ ,సివిల్ కానిస్టేబుల్ ,సుమారు 80 మంది బందోబస్తులో పాల్గొన్నారు. అలాగే క్యూ పద్ధతి ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా మహిళ కానిస్టేబుల్ తో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి జరిగే శివకళ్యాణం సమయంలో గోదావరి పరివాహక ప్రాంతం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

**- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ**

మోతే గ్రామం నుంచి వెళ్లే భక్తులుగోదావరిలో నీళ్లు తక్కువగా ఉండడంతో కాలినడక నే భక్తులు స్వామివారిని దర్శించుకుని తిరిగి కాలినడకనే వచ్చిన భక్తులకు అధికారులు సరైన మంచినీటి వసతి కల్పించకపోయిన ఆలయ కమిటీ,గ్రామస్తులు ఆధ్వర్యంలో మోతె పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానంలో భక్తులు తృప్తిగా భోజనం చేసి అన్నదాత సుఖీభవ అని దీవించి వెళ్లారు. అన్నదానం ఏర్పాటుచేసిన ఆలయ కమిటీకి , స్థానికులకు భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**- ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు**

ఆలయ ప్రాంగణం, పుష్కర్ ఘాట్ వద్ద బూర్గం పహాడ్ మండల ప్రభుత్వ వైద్యులు ఏఎన్ఎంలు ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**- పెద్ద రావి గూడెం తరలిన మండల వాసులు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బూర్గం పహాడ్ మండలం లో ఉన్న పెద్ద రావి గూడెం కేదారేశ్వర స్వామి తెలంగాణ వచ్చిన తర్వాత ఆంధ్ర లో కలిసిన కేదారేశ్వర స్వామి ఆలయానికి మండల నుండి భారీగా భక్తులు తరలి వెళ్లారు. ప్రతి ఏటా స్వామిని దర్శించుకోవడానికి నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర, లక్ష్మీ ్మపురం, సారపాక తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

**- బూర్గంపాడు శివాలయంలో శివరాత్రి పర్వదినం**

బూర్గంపాడు శివాలయం లో శివరాత్రి పర్వదినం రోజున తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పంచామృత అభిషేకం రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా మేళా తాళాలతోకోలాటాల నడుమ కనులవిందుగా జరుగును. ఈ కల్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**- నాగినేని ప్రోలు రెడ్డి పాలెం శివాలయం లో భక్తుల కిటకిట**


మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 4.30గంటల నుండి అభిషేక కార్యక్రమం అనంతరం 9 గంటలకు రుద్రహోమం జరిపించారు. భక్తులతో ఆలయం పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం 6 గంటల నుండి కోలాటం నృత్యాలు అనంతరం 7 గంటల నుండి అన్నప్రసాద కార్యక్రమం రాత్రి 9 గంటల నుండి ఎదుర్కోలు కార్యక్రమం తదుపరి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేటి ఉదయం వసంతోత్సవ సాయంత్రం4 గంటల నుండి కల్యాణోత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ కోలాట నృత్యాలతో గ్రామపురవీధుల నందు ఊరేగింపు నిర్వహించనున్నారు.

# ఉత్కంఠతకు తెర...

- కొలువు దీరనున్న కొత్త పాలకవర్గం...
- నేడే మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక...
- ప్రమాణస్వీకారం చేయనున్న కార్పొరేటర్లు...



**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**
ఇన్ని రోజులుగా కార్పొరేషన్ మీరెవరు ఎవరు అనే ఉత్కంఠతకు తెరపడనుంది. ఇంకా కొన్ని గంటల్లో కొత్తగూడెం మేయర్ ఎవరు అనేది రివిల్ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ లోని మొత్తం 60 డివిజన్లకు ఈనెల 11వ తేదీన పోలింగ్ జరిగింది. 13వ తేదీన ఓట్లు లెక్కింపు నిర్వహించారు. అత్యధికంగా మెజార్టీతో గెలుపొందిన 60 మంది కార్పొరేటర్లు సోమవారం కొత్త పాలకవర్గంగా కొలువు తీరని అన్నారు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో తొలి సమావేశం సోమవారం జరగనుంది ఈ సమావేశంలో సిపిఐ పార్టీ నుంచి మేయర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. మంత్రులు ఎమ్మెల్యేలు అధికారుల సమక్షంలో కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం చేయనుంది. మొత్తం 60 డివిషన్లో గాను 22 డివిజన్లు సిపిఐ కి 22 డివిజన్లు కాంగ్రెస్కి 8 డివిజన్లు టిఆర్ఎస్కి 6 డివిజన్లు స్వతంత్రులు సిపిఐ కి బిజెపికి ఒక్కొక్క డివిజన్ చొప్పున దక్కించుకున్నాయి అయితే ఏ పార్టీకి ఆదిత్యత రాకపోవడంతో కాంగ్రెస్ సిపిఐలు పొత్తుగా ఏర్పడి సిపిఐ పార్టీకి మేయర్ పదవిని కాంగ్రెస్ పార్టీకి డిప్యూటీ పై పదవి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీంతో సోమవారం నాడు కొత్త పాలకవర్గం కొలువు తీరనుంది.




## లక్ష్మీదేవిపల్లిలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**పాల్వంచ, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం గిరిజన సోదరుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, గిరిజన సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి అజ్మీర్ లకపతి అధ్యక్షత వహించారు. లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ మంజూల విజయ్ దంపతులు, బసవతారం కాలనీ సర్పంచ్ జరుపుల కాశమ్మ వెంకటేశ్వర్లు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ లంబాడా గిరిజన సోదరుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు యుగయుగాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. మానవజాతి శాంతి మార్గంలో నడవాలని, చెడును విడిచి భక్తిశ్రద్ధలతో ధర్మమార్గంలో పయనించాలని మహారాజ్ ఇచ్చిన సందేశం ఎంతో విలువైనదని వారు తెలిపారు. గిరిజన సోదరులకు ఆదర్శప్రాయుడిగా నిలిచిన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధించిన మార్గాన్ని అనుసరించి లంబాడా గిరిజన కుటుంబాల్లోని యువత విద్యావంతులుగా ఎదగాలని, ధర్మబద్ధమైన జీవితాన్ని గడపాలని గ్రామస్తులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో యువతరం కీలక పాత్ర పోషించాలని కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు సూచించారు. జయంతి వేడుకల సందర్భంగా భక్తిశ్రద్ధలతో "జై సేవాలాల్, జై జై సేవాలాల్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా మంగీలాల్, గుగులోత్ కుశాల్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంగోత్ మోహన్ సింగ్, భూక్యా దావు నాయక్, మాలోత్ తారాచంద్ నాయక్, భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సేవాలాల్ గుడికి భూమిపూజ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ వేడుకల నిర్వహణకు గ్రామస్తులు, గిరిజన సంఘాల నాయకులు సహకరించారు.

# కనకాద్రి గుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

- కనకాద్రి గుట్టలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అభిషేకాలు ప్రత్యేక పూజలలో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు
- కనకాద్రి గుట్టలపై మహాశివరాత్రి సంబరాలు హాజరైన వేలాది మంది భక్తులు





**చంద్రుగొండ, ప్రభాతవార్త:**
పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని రెవెన్యూ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండలం బెండల పాడు శివారు అటవీ ప్రాంతం కనకాద్రి గుట్టలపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఆ ప్రాంతాన్ని కాకతీయుల కాలం నాటి కట్టడాలను వాటి విశేషాలను తెలుసుకొని ఈ ప్రాంతం అభివృద్ధి చెంది పర్యాటక కేంద్రంగా మారితే రాష్ట్రంలోనే ప్రత్యేకత చెందిన ప్రాంతంగా గుర్తింపు పొందుతుందని ఆయన తెలిపారు. దీనికోసం తన వంతుగా కృషి చేస్తారని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి జరిగితే చంద్రుగొండ మండలం తో పాటు గిరిజన గ్రామీణ బెండలపాడు అభివృద్ధి చెంది ఆ ప్రాంతవాసులకు ఆదాయ వనరులకు అవకాశం దొరుకు తుందన్నారు. ఈ సందర్భంగా పొంగిలేటి శ్రీనివాస్ దంపతులు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలను వేద పండితులు పూజారి వీఆర్కే మూర్తి, వేణు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు సహాయ సహకారాలు అందించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులందరూ ఉదయాన్నే గుట్టలపై వేచి ఉన్న దేవాలయానికి చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా శివనామ స్వరంతో మారుమోగింది భక్తులుస్వామివారికి పూజ కార్యక్రమాలు చేపట్టినారు చంద్రుగొండ మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారులు తనుజ వెంకటప్రసాద్ లు పాల్గొని వైద్య శిబిరం నిర్వహించగా మండల అభివృద్ధి అధికారి బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో సెక్రటరీలు పంచాయతీ పాలకవర్గం పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతలిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి బొజ్యా నాయక్ దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ సర్పంచు బొర్రా లలి కిరణ్ రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన రక్షణ సువార్త సభలు

- రెండ్రోజులుగా ఆధ్యాత్మిక ఆరాధనలు ప్రార్థనలు
- ఆర్సియం ఫాదర్ జేసు ప్రసాద్, అరుణ్



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**
మండల పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో మండల కేంద్రంలోని శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆర్సిఎం చర్చిప్రక్కన జరిగిన ముగింపు ఐఖ్య రక్షణ సువార్త సభలు రెండ్రోజుల పాటుగా ఆధ్యాత్మిక ఆరాధనలు ప్రార్థనలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని రోమన్ క్యాథలిక్ మిషన్ స్థానిక విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సిద్దెల జేసు ప్రసాద్, గబ్బెట అరుణ్ తెలిపారు. ఈరక్షణ సువార్త సభలకు మండల ఫెలోషిప్ అధ్యక్షులు అశోక్, ఇమ్మానియేల్ ఆంధ్రయ్య, ఖమ్మం జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, డేవిడ్ పుష్పవతి హాజరయ్యారు. అనంతరం ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖపట్నం నుండి గుడ్ మార్నింగ్ హోలీ స్పిరిట్ ప్రే టీమ్ దైవజనులు రాజశేఖర్, విజయ్, సంజయ్ పాల్గొని క్రైస్తవ భక్తులకు వాక్యోపదేశం అందించారు. ఏసుక్రీస్తు నామమున ప్రార్థన చేయడంతో వ్యాధిబాధలు అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తొలగి పోతాయని ఆధ్యాత్మికంగా ప్రార్థనలు సలపాలని బోధించారు. క్రైస్తవులకు దిక్సూచి పునీత పేతురు పౌలు సువార్త ప్రకటన ఎంతో దోహదపడుతుందని సూచించారు. అనంతరం జ్యోతిర్మయి యానిమేటర్ దంపతులు ప్రభాకర్ సులోచన సువార్త గీతాలు గీతాలు ఈనేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని క్రైస్తవ భక్తులకు, ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని ఆలకించారు. ఈ కార్యక్రమంలో ఏసేపు, సత్యం, రామ్మూర్తి, జాన్ విక్టర్, ప్రభుదాస్, పాల్రాజ్, రామ్మూర్తి, కృపావతి, కొర్నెలి, జానుబాబు, శ్రీనివాసరావుపాల్, జాన్ విక్టర్, ఆర్ కొర్నేలీ, సామ్యూల్, కుర్నేలి, కృపాశేఖర్, ఉపదేశులు కిరణ్ నాగేశ్వరరావు అంతోని, సంఘ నాయకులు నాగేష్, రామ్మూర్తి, మరియదళం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని దేవాలయాల్లో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో కొలువుదీరి ఉన్న కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగిన శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పాటు కాకర్ల గ్రామ సమీపంలోని పాలగుట్ట పైన కొలువుదీరి ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, బేతాళపాడు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలోని కొండపై ఉన్న సోమేశ్వర స్వామి ఆలయంలో కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తైవాన్ని దర్శనం దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పాపకొల్లు ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు తెలికిచర్ల మధు కుమార్ శర్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. రాత్రి సమయంలో ఆలయాల వద్ద జరిగిన శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. దైవ కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, దైవ కళ్యాణం సందర్భంగా భక్తులకు అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.

# ప్రజల హృదయాలను గెలిచిన వారే నిజమైన నాయకులు

**- మధిర చైర్ పర్సన్ పేరు ప్రకటించే బాధ్యత ఇన్చార్జి మంత్రిదే**

**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమిష్టి నిర్ణయాలతో సేవ చేయాలి**

**- కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**మధిర, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



రాజకీయ నాయకులుగా ప్రజాప్రతినిధులుగాప్రజల హృదయాలు గెలిచినప్పుడే నిజమైన నాయకులుగా గుర్తించబడతారని, పదవులనేటివి తోక లాంటివని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధిరలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన వారి ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, వారి కష్టసుఖాల్లో తోడుండే వారే నిజమైన నాయకులుగా గుర్తింపు పొందుతారన్నారు. పదవులు వస్తుంటాయి.. పోతుంటాయనీ రాజకీయంలో పదవులు అనేవి శాశ్వతం కాదన్నారు. పదవులనేటివి కేవలం ఆ నాయకునికి తోకల వంటివి మాత్రమే" అని అన్నారు. నాయకత్వం అంటే కేవలం అధికారం చెలాయించడం కాదని, ప్రజల హృదయాలను గెలుచుకోవడమని హితబోధ చేశారు. తనను నమ్మి ఓటు వేసిన డివిజన్ ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చినా, మా నాయకుడు ఉన్నాడు అనే భరోసా కల్పించినప్పుడే ఒక కౌన్సిలర్ విజయం సార్థకమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలకు కట్టుబడి, క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు.మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్, కౌన్సిలర్లు అందరూ సమన్వయంతో పని చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. వ్యక్తిగత నిర్ణయాలకు తావులేకుండా, పట్టణ ప్రయోజనాలే పరమావధిగా సమిష్టి నిర్ణయాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. అధిష్టానం మాటే శిరోధార్యమనీ మున్సిపల్ చైర్మన్ ఎంపికపై పార్టీ అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. అభ్యర్థి ఎంపికలో ఎలాంటి తారతమ్యాలు ఉండవని, అర్హత, పార్టీ విధేయత ఆధారంగానే ఎంపిక ఉంటుందని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పార్టీ నిర్ణయాలను అమలు చేసేందుకు, కౌన్సిలర్లకు మార్గనిర్దేశం చేసేందుకు కౌన్సిలర్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోన ధని కుమార్ కు విప్ జారీ చేసే అధికారాన్ని అప్పగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గెలిచిన నూతన కౌన్సిలర్లను ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు. అదేవిధంగా ఎంతో కష్టపడి గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.




# మండల కేంద్రంలోని జానకిపురం ఎస్సీ బాయ్స్ హాస్టల్ సరైన బిల్డింగ్ లేక విద్యార్థుల అవస్థలు: పీడీఎస్‌యు

**బోనకల్, ప్రభాతవార్త :** ఎమ్మెల్యేలు మంత్రులు మారిన పేద విద్యార్థుల బతుకులు మారలేదు... ఈరోజు పిడిఎస్యు ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలోని జానకిపురం ఎస్సీ హాస్టల్లో వెల్డింగు సరిగా లేక బాత్రూమ్స్ సరిగా లేక వర్షం వస్తే ఎప్పుడు కూలిపోయే పరిస్థితి తెలియదు హాస్టల్లో విద్యార్థులు 35 మంది చదువుకుంటున్నారు విద్యార్థులు మంచినీటి ట్యాంక్ సేఫ్టీ లేక వాటర్ తాగి విద్యార్థులు జ్వరం లాంటివి వస్తున్నాయి ఈరోజు పిడిఎస్యు ఆధ్వర్యంలో హాస్టల్స్ ను సందర్శించడం జరిగింది..ఈ సందర్భంగా. శిదీలీగి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న బోనకల్ మండలం కేంద్రంలోని పేద విద్యార్థులు చదువుకుంటున్న ఎస్సీ హాస్టల్ సమస్యలను పరిష్కరించకుండా అవి శిథిల వ్యవస్థలో ఉందిఎప్పుడు కూల్పే పరిస్థితి తెలియదు సుమారు జానకిపురం ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో విద్యార్థులు 35 మంది నివసిస్తున్నారు వారు మరోపక్క చదువుకోవాలంటే అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితిలో విద్యార్థులు భయంతో గడుపుతున్నారు మధిర నియోజకవర్గంలో అవుతున్నాయి బాత్రూమ్స్ ఎప్పుడు కూడా కూలిపోయావే తెలియదు క్లీనింగ్ కూడా లేదు జిల్లా అధికారులు ఆఫీసులో వారికి పరిమితం అవుతున్నారు స్పెషల్ ఆఫీసర్ అని చెప్పుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ పనిచేస్తున్నాయి పేరు ఆఫీసర్లు కాలం గడుపుతు ప్రభుత్వం ఇప్పటికఆలోచనలు మానుకొని ప్రభుత్వ వ్యత్యాసం కాపాడాలని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్ నాగార్జున పాల్గొన్నారు.



# రాష్ట్రం ప్రజలు సుభిక్షంగా ఉండాలని శివున్ని వేడుకున్నా...

**- మృత్యుంజయస్వామి ఆలయంలో సీఎం క్యాబినెట్ మంత్రుల పేర్లతో అభిషేకాలు**

**- డిప్యూటీ సీఎం దంపతుల ప్రత్యేక పూజలు**

**- మృత్యుంజయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**మధిర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని పరమశివుని వేడుకున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మహా మహిమాన్విత మృత్యుంజయస్వామి ఆలయంలో భట్టి విక్రమార్క నందిని దంపతులు స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ఫణి శర్మ మేళ తాళాలతో ఎదురేగి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి తోడుకొని వచ్చారు. స్వామివారికి పూజలు నిర్వహించే సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేబినెట్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొండా సురేఖ సీతక్క పోన్నం ప్రభాకర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు వాకిటి శ్రీహరి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అజారుద్దీన్, దామోదర రాజనర్సింహ గడ్డం వినోద్ కుమార్ గోత్రనామాలుపేర్లతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భట్టి విక్రమార్క దంపతులకు ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వాదాన్ని అందించి తీర్థ ప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడంలో గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తున్నదని అన్నారు. విజన్ 20 47 డాక్యుమెంట్ మేరకు త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఆర్థిక సమృద్ధిని సాధించాలని ప్రజలందరికీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించేందుకు పాలకవర్గానికి ఆశీర్వాదాలు అందించాలని శివుని కోరుకున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మహాశివరాత్రి తిరునాళ్ల వేడుకలను పురస్కరించుకొని మధిరలో భక్తులకు కల్పించిన సౌకర్యాలను కూడా ఈ సందర్భంగా ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పలువురు తాజా కౌన్సిలర్లు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్త రంగా హనుమంతరావు దేవిశెట్టి రంగా రావుతోపాటు పెద్ద ఎత్తున భక్తులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. శివ నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణంమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మృత్యుంజయ స్వామి ఆలయం లో శనివారం అర్ధరాత్రి లింగోద్భవ సమయాన స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పరిసర గ్రామాలతో పాటు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుండి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో జగన్మోహన్రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. వైరా ఏసిపి సారంగపాణి నేతృత్వంలో మధిర పట్టణ రూరల్ సర్కిల్ సిఐలు దోమల రమేష్ డి మధు రెండు సర్కిల్ పరిధిలోని సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది పనులు నిర్వహించారు. ఈనెల 18 వరకు తిరునాళ్లు జరగనున్నాయి.



# భక్తిశ్రద్ధలతో వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**బోనకల్, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ గోవిందాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆదివారం తెలంగాణా విశ్వబ్రాహ్మణ విశ్వాఖర్మ సంఘం రి నెం 329/2021 సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్ చారి గారి ఆదేశాల మేరకు బోనకల్ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిమ్మల సైదయ్య షాపింగ్ కాంప్లెక్స్ రైల్వే గేట్ దగ్గర కల్యాణ మహోత్సవం పూజ కార్యక్రమం మండల పురోహితులు వజ్రాల రాధా కృష్ణమాచారి చే భక్తిశ్రద్ధలతో నిర్వహించటం జరిగినది. ఈ కళ్యాణ మహోత్సవంలో చిట్టినోజు సతీష్ చారి కళ్యాణి దంపతులు పీతల మీద కూర్చోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల , జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి, మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల రాజయ్య చారి, మండల కార్యనిర్వాహక కార్యదర్శి రావుట్ల లక్ష్మీ  ్మనారాయణ చారి సహాయ కార్యదర్శి వెల్ది రామాచారి, రావుట్ల కళావతి, నిమ్మల రాజశేఖర్ సుజాత, పంతంగి శ్రీలేఖ, వజ్రాల లక్ష్మి ్మ, రైల్వే దాసు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**- సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శం..**

**- గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**

**బోనకల్, ప్రభాతవార్త :** బంజారా సమాజ ఆధ్యాత్మిక గురువైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోనకల్ గ్రామంలోనీ గిరిజన కాలనీలో.. సేవాలాల్ జయంతి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహారాజ్ ఆశీస్సులు కోరుకున్నారు.కార్యక్రమంలో 9వ వార్డ్ మెంబర్ జరుపుల లావణ్య శివకిష్ణ దంపతులు మరియు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.సర్పంచ్ జ్యోతి కొండ దంపతులు మాట్లాడుతూ... సంతు సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సత్యనిష్ఠ, సేవాభావం ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, సామాజిక ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు.ఈ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య సంతోషంగా, శాంతియుత వాతావరణంలో కొనసాగాయి.



# సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి రంగాపురంలో ఘనంగా వేడుకలు

**పాల్వంచ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రంగాపురం గ్రామంలో ఆదివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను గ్రామస్తులు,గిరిజన సోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ,లంబాడా గిరిజన సోదరుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు యుగయుగాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు.మానవజాతి శాంతి మార్గంలో నడవాలని,చెడును విడిచి భక్తిశ్రద్ధలతో ధర్మమార్గంలో పయనించాలని మహారాజ్ ఇచ్చిన సందేశం ఎంతో విలువైనదని ఆయన అన్నారు.గిరిజన సోదరులకు ఆదర్శప్రాయుడిగా నిలిచిన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధించిన మార్గాన్ని అనుసరించి లంబాడా గిరిజన కుటుంబాల్లోని యువత విద్యావంతులుగా ఎదగాలని,చెడు అలవాట్లకు బానిసలు కాకుండా నీతి,ధర్మబద్ధమైన జీవితాన్ని గడపాలని ఎస్సై సురేష్ పిలుపునిచ్చారు.



మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో యువతరం కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు భానోత్ కృష్ణ,కోర్ర రాములు,నూనవత్ రమేష్,నూనవత్ దేవా,నూనవత్ రఘురాం, బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని పెద్దలు,మహిళలు,యువత అధిక సంఖ్యలో హాజరై మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# నిస్వార్థ ప్రజాసేవకు పట్టాభిషేకం... ప్రజాయోధుడు "గుమ్మడి"కి గౌరవ వందనం!

**- టియూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్**

**పాల్వంచ,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**



స్థానిక ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియూసీఐ) పట్టణ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో టియూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఐదుసార్లు ఇల్లందు శాసనసభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ గుమ్మడి నర్సయ్య లాంటి వ్యక్తిని నేటి తరం యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.అతి సామాన్య జీవితం గడుపుతూ,హంగూ ఆర్భాటాలకు దూరంగా నిరాడంబరుడిగా జీవిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య నిస్వార్థ ప్రజా ప్రతినిధిగా,ప్రజా పోరాటాల యోధుడిగా,పీడిత ప్రజల ప్రియతమ నాయకుడిగా, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారని ఆయన కొనియాడారు.నేటికీ ఉద్యమమే ఊపిరిగా,ప్రజలే ప్రాణంగా, అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న గుమ్మడి నర్సయ్య చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం మనందరికీ గర్వకారణమని అన్నారు. "పదవులు రావచ్చు.. పోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం మాత్రం శాశ్వతం" అని ఈ సందర్భంగా గోనెల రమేష్ వ్యాఖ్యానించారు.ఐదు




పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా, సామాన్య రైతులా,సామాన్య ప్రయాణికుడిలా బ్రతుకుతున్న గుమ్మడి నర్సయ్య జీవనశైలి నేటి తరానికి ఒక గొప్ప పాఠమని,ఆయన ఆదర్శాలను యువతీయువకులు స్వీకరించి రాజకీయ ప్రక్షాళనకు నడుకట్టు వేయాలని ఆకాంక్షి ంచారు.ఇంతటి మహనీయునికి డాక్టరేట్ ఇచ్చి గౌరవించిన చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ డాక్టరేట్ పురస్కారానికే ఒక గౌరవమని,ప్రజల నాయకుడు గుమ్మడి నర్సయ్య హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని టియూసీఐ పాల్వంచ ఏరియా కమిటీ తరపున గోనెల రమేష్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో టియూసీఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు వేల్పుల రమేష్,కుంజా భాస్కర్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆశ్రమంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**- బంజారాలు సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీఎస్టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, కార్పొరేటర్ స్వప్న, టీఎస్టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, రాష్ట్ర సలహాదారులు రత్నాకర్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి సీతారాం, డాక్టర్ విజయకుమార్, ఇంటిలిజెన్సీ సీఐ హరి సింగ్, గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు భూక్య రమేష్ రాథోడ్, కేటీపీఎస్ డీఈ మంగీలాల్, భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ బి.ఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ వీరా నాయక్, మున్సిపల్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ చౌహాన్ తదితరులు హాజరయ్యారు. అలాగే సేవాలాల్ సేన నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అటవీ అధికారులు, కేటీపీఎస్ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు,



మీడియా ప్రతినిధులు, పోలీసు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. వక్తలు సేవాలాల్ మహారాజ్ బోధనలు, సమాజ సేవా భావం, ప్రకృతి పరిరక్షణపై ఆయన చూపిన మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. సమాజ ఐక్యత, సేవా భావం, సంస్కృతి పరిరక్షణలో ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.

# నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

**- తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ**

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్, తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ నవూరి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన న్యాయవృత్తి గౌరవానికి, న్యాయపాలనకు, న్యాయవ్యవస్థకు నేరుగా జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నాడు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించాలని ఫెడరేషన్ నిర్ణయించినట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 10:30 గంటలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లలో సంతాప సమావేశాలు నిర్వహించబడతాయని చెప్పారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు ప్రధాన ద్వారాల ముందు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టి, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిందితులను అరెస్ట్ చేసి, వేగవంతమైన మరియు నిష్పక్షపాత విచారణ జరిపి, దోషులకు కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే అమలు చేయాలని కోరారు. అలాగే మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి న్యాయవాదుల రక్షణ చట్టం అమలు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లు, న్యాయవాదులు ఈ నిరసన కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పాల్వంచ టెన్నిస్ స్టార్ అన్నంకు మరోసారి హైదరాబాద్ ఓపెన్లో విజేతగా నిలిచిన ఘనత

**పాల్వంచ,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**




జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారుడిగా పాల్వంచకు పేరు తెచ్చిన అన్నం వెంకటేశ్వర్లు మరోసారి తన సత్తా చాటుకున్నాడు. 23వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ (హూట్ట)లో అతను డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచాడు.శనివారం జూబ్లీ హిల్స్‌లోని జూబ్లీ క్లబ్లో జరిగిన ఫైనల్ పోటీలలో అన్నం వెంకటేశ్వర్లురాంబాబు జోడీ 60 విభాగంలో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచింది.ఈ విజయంతో అన్నం తన ఖాతాలో మరో విజేత ట్రోఫీని జమ చేసుకున్నాడు.గత ఏడాది కాలంలో జాతీయ స్థాయి టోర్నమెంట్లలో అన్నం వెంకటేశ్వర్లు ఆరుసార్లు విజేతగా నిలవడం విశేషం.ఈ స్థిరమైన ప్రదర్శనతో అతను జాతీయ టెన్నిస్ రంగంలో తనదైన ముద్ర వేసుకుంటున్నాడు.అన్నం విజయం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని అతని స్వగ్రామంలో టెన్నిస్ అభిమానులు, కుటుంబ సభ్యులు,క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. వెంకటేశ్వర్లు,డాక్టర్ యుగంధర్ రెడ్డి,భాస్కర్,కబీర్,వంశీ, కృష్ణారావు,కోచ్ డానియల్ తదితరులు పాల్గొన్ని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏటీపీ సభ్యులు, తల్లిదండ్రులు కూడా అభినందించారు.



# శివోహం...!!

**- భక్తులతో కిక్కిరిసిన శైవాలయాలు**


**- ఘనంగా శివరాత్రి వేడుకలు**

**- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు**

**- శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెం తో పాటు పరిసర పట్టణాలు మండలాల్లో ఘనంగా శివరాత్రి వేడుకలు జరిగాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు తల స్నానాలు ఆచరించి సమీప దేవాలయాలకు తరలి వెళ్లారు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలను విద్యుత్ దీపాలంకరణతో కాంతులీలుతున్నాయి పాల్వంచలోని చింతలచెరువు కట్ట వద్ద ఉన్న కాకతీయుల కాలంనాటి శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పోటెత్తారు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ప్రతి ఒక్క క్యూ లైన్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి గోత్రనామార్చిన పూజలు చేశారు కొత్తగూడెం మహంకాళి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది శివపార్వతుల తాండవం నృత్యరూపకం భక్తులకు మంచి ఉత్సాహాన్ని కలిగించింది చాలా మంది భక్తులు రాత్రి జాగరణ సమీప ఆలయాల్లో చేశారు శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు కొన్నిచోట్ల భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



# న్యూ విజన్‌లో ఘనంగా వార్షిక క్రీడా సంబరాలు





**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** న్యూ విజన్ స్కూల్‌లో నిర్వహిస్తున్న వార్షిక క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమానికి తెలుగు టైటాన్స్ ప్రో కబడ్డీ క్రీడాకారుడు టి. ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, అది శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. మైదానంలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న సమయస్ఫూర్తిని ఆయన అభినందించారు. తదనంతరం ప్రసిద్ధ కబడ్డీ క్రీడాకారుడు టి.ప్రసాద్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. నిరంతరం తరగతి గదిలో పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు, నేడు మైదానంలో తమ శక్తిని, ధీరత్వాన్ని ప్రదర్శించారు. పోటీల చివరి రోజైన శనివారం ప్రధానంగా కబడ్డీ, ఖోఖో, టెన్నిస్, స్కిప్పింగ్ ఆటలు కొనసాగాయి. విద్యార్థులు జట్లుగా విడిపోయి గెలుపు కోసం పోరాడిన తీరు చూపరులను కట్టిపడేసింది. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం పెరుగుతుందని డైరెక్టర్ కార్తీక్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





# అనాధ శవాలకు అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 15(ప్రభాతవార్త):**



అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు ఆదివారం రెండు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించారు. డోర్నకల్ జి ఆర్ పి పోలీస్ పరిధిలో ఇటీవల పాపటపల్లి దగ్గర గుర్తుతెలియని 60 సంవత్సరాల లోపు మగ వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందగా అమృతదేహాన్ని రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినారు. ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగ భావించిన రైల్వే పోలీస్ ఆదేశానుసరం ఈ మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలో బోనకల్ నాగులవంచ రైల్వే లైన్ మధ్యలో చత్తీస్గడ్ రాష్ట్రంపల్గరి జిల్లాకు చెందిన లోకేశ్వర్ సాహు రైలు ప్రయాణంలో రైలు నుండి జారిపడి మృతి చెందగా మృతదేహాన్ని ఖమ్మం జిఆర్పి పోలీస్ వారు ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మార్చరిలో భద్రపరిచినారు. మృతుడి దగ్గర ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా తండ్రిని కుటుంబ సభ్యుల్ని రైల్వే పోలీస్ వారు పిలిపించగా ఖమ్మం వచ్చి మృతదేహాన్ని చూసి గుర్తుపట్టినారు కానీ పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని చత్తీస్గఢ్ సొంత ఊరికి మృతదేహాన్ని తీసుకెళ్లే ఆర్థిక స్థోమత లేక మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని అన్నం ఫౌండేషన్ కి రైల్వే పోలీస్ వారు కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వగాఈ రెండు మృతదేహాలను రైల్వే పోలీస్ వైద్యశాల సిబ్బంది మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని ఈ రనగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి కుటుంబ సభ్యుల సమక్షంలో దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమారామలింగేశ్వర ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం





**పినపాక ప్రభాతవార్త:** భక్తిశ్రద్ధల నడుమ దుగినేపల్లి గ్రామంలోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేద మంత్రోచ్చారణలతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కళ్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. సుమారు 2000 మంది భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు సంప్రదాయబద్ధంగా కంకణ బంధనం, మంగళాష్టకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# రాష్ట్ర చరిత్రలో నేరడ పోటీలు చారిత్రాత్మకం...

- ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని వేడుకోలు..
- డిప్యూటీ సీఎం భట్టి దంపతులు ప్రత్యేక పూజలు
- నేరడ శివలయానికి పోటెత్తిన భక్తులు

**చింతకాని ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**





తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నేరడ గ్రామంలో నిర్వహించే రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు చారిత్రాత్మకం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రజలు వర్ధిల్లాలని పరమశివుని వేడుకున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నెరడ శివలయంలో భట్టి విక్రమార్క నందిని దంపతులు స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ చిన్న గ్రామమైన నేరడ రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు వేదికగా మారడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు గత 45 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా నిర్వహిస్తున్నారని ఈ క్రీడల వల్ల పల్లె క్రీడలు పల్లెలో పండుగ వాతావరణము సంతరించుకుందన్నారు అంతేకాకుండా రాష్ట్రస్థాయిలోనే నేరడా కబడ్డీ పోటీలకు దిక్సూచిలా మారిందని ఆయన పేర్కొన్నారు స్వామివారికి పూజలు నిర్వహించే సందర్భంలో పలువురు గోత్రనామాలుపేర్లతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భట్టి విక్రమార్క దంపతులకు ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వాదాన్ని అందించి తీర్థ ప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడంలో గురుతరమైన బాధ్యతను నిర్వహిస్తున్నదని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను కూడా ఈ సందర్భంలో కలయ తిరుగుతూ ఆయన పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపకులు దూసరి శ్రీరాములు సర్పంచ్ దుసరి నేతాజీ ఆ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు ఖమ్మం ఎఎంసి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి దుసరీ గోపాలరావు , జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు తోటకూరి ప్రగతి ,చెవులు తిరుపతిరావు మంకెన నాగేశ్వరరావు కోట బాల యేసు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం గాంధీచౌక్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈరోజు సుగ్గల వారి తోట లో శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఈ వి.వి నరసింహారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శంభో.. శంకర.. హర.. హర.. మహాదేవ..

- శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు
- వైభవంగా శివ పార్వతుల కల్యాణ వేడుకలు
- ఆధ్యాత్మికతతో ఊగిన పల్లెలు





**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 15:**
మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని శైవ క్షేత్రాలు భక్తుల శివనామస్మరణ తో మార్మోగినాయి. ఉదయం నుండే ఆలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడినాయి. భక్తి శ్రద్ధలతో భక్తులు దేవాలయాల్లోని దేవతామూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు వంటి కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు, ఆచార్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు, జాగరణ వంటి భక్తి పూర్వకమైన కార్యక్రమాల్లో లీనమైపోయారు. అశ్వాపురం సి ఐ జి అశోక్ రెడ్డి, మండల ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అశ్వాపురం మండలంలోని, దక్షిణ కాశీ విశ్వేశ్వర త్రయోదశి జ్యోతిర్లింగ క్షేత్రం గా పిలువబడే అమ్మా నాగ నారాయణి శక్తి పీఠం, చింతిర్యాల వద్ద పురోహితులు బ్రహ్మశ్రీ మొతుకూరి ఫణీంద్ర శర్మ చే శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మొండికుంట లోని ఉమా మహేశ్వర స్వామి ఆలయం నందు ప్రత్యేక అభిషేకాలు ,రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ ఆచార్యులు అమరవాది రాహులాచార్యులు చే శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మల్లెల మడుగు లోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం నందు భక్తులు బోనాలు, మొక్కులు, చెల్లించి పట్నాలు వేశారు. ఒగ్గు పూజారులు కొమరయ్య, సమ్మయ్య లచే కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. శివలింగాపురం గ్రామంలో శివాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి, భక్తులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో దేవాలయాల వద్ద దాతల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ ల వారు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. మొత్తంగా మండల వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

# యువత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం
- యువత మంచి క్రమశిక్షణతో నడుచుకోవాలి
- మణుగూరు ఏరియా దుర్గం రామచందర్





**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:**
యువత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఇనపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం సీఈఆర్ క్లబ్ నందు మణుగూరు బాస్కెట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంబీసీ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు మంచి క్రమశిక్షణను నేర్చుకోవాలన్నారు. మణుగూరు లో బాస్కెట్ బాల్ టోర్నమెంట్ క్రీడా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తొలుత పినపాక ఎమ్మెల్యే పాయంకు బాస్కెట్‌బాల్ కార్యనిర్వాహకులు జెర్సీని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత , ఉప సర్పంచ్ కోటుం మనోజ్ కుమార్ , సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , కూనవరం పంచాయతీ 10వ వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, క్రీడాకారులు, నిర్వాహకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంభో శివ శంకర..!

- శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం
- పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 :**
మణుగూరు మండలంలో మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఆదివారం భక్తులు నీలకంఠేశ్వరుని ఆలయాలకు పోటెత్తారు. ఆలయాలకు భారీగా తరలివచ్చిన భక్తులు మహాశివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పి వి కాలనీ శ్రీ చంద్రమోళీశ్వర స్వామి ఆలయంలో, కొండా యిగూడెంలోని శ్రీ మహాశైవ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున గోదావరి కి తరలివెళ్లి పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు లోని శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సిఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయం వద్ద పులిహోర పంపిణీ



**మణుగూరు, ప్రభాత వార్త, ఫిబ్రవరి 15:**
మణుగూరులోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు ఉచితంగా పులిహోర ప్రసాదాలు రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మరియు ఎండీ షబనా, కోరి శ్యామల, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నపురం శైలజ, సౌజన్య డాకూరి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.




# రైతులను పట్టించుకోని ప్రజా పాలన

- రైతు భరోసాను విడుదల చేయాలి
- యూరియా యాప్‌ను ఎత్తివేయాలి
- రైతులకు బోనస్ పూర్తిగా చెల్లించాలి
- రైతు భీమా పథకం కొనసాగించాలి
- రైతుకూలీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి
- బిఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి



**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 15:**
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, రైతు కూలీ లకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని అశ్వాపురం బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అశ్వాపురం మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ అధికార ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలప్పుడు రైతులకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పథకాలన్నీ అమలుచేస్తాం అని అనేక రకాల హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇంత వరకు ఏ ఒక్క హామీ ని కూడా పూర్తిగా నెరవేర్చకుండా మీనమేషాలు లెక్కపెడుతుందని విమర్శించారు. అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ చేస్తామని చెప్పి అరకొరగా ఇచ్చారన్నారు. రైతు బంధును రైతు భరోసా మార్చి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ప్రతీ సీజన్ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు బంధును పెంచి ఇస్తాం అనే మాట తప్పి ఇచ్చే రైతుబంధు కూడా కొన్ని సీజన్ లు ఎగ్గొట్టి రైతులను అరిగోస పెడుతుందన్నారు. అన్ని వడ్లకు బోనస్ ఇస్తామని మాట తప్పి సన్న వడ్లకు మాత్రమే అని చెప్పి అవి కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. గత రబీ సీజన్ కు బోనస్ సక్రమంగా అయ్యాకపోగా, ఈ ఖరీఫ్ లో పంట కొనుగోలు చేసి రెండు నెలలు పూర్తి కావస్తున్నా ఇంకా రైతులకు బోనస్ చెల్లించలేదని దుయ్యబట్టారు. రైతులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆ రైతు కుటుంబం ఆర్థిక నష్టాలకు గురి కాకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఆ కుటుంబానికి ప్రభుత్వమే భీమా చెల్లించి దశదిన కర్మల లోపే ఆ కుటుంబానికి అయిదు లక్షల రూపాయలు అందే విధంగా రైతు భీమా తో ఆదుకుందన్నారు. కానీ ఈ ప్రభుత్వం రైతు బీమా ను పూర్తిగా ఎత్తివేసిందని రైతుల కుటుంబాలకు ఉపయోగపడే రైతు భీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ కూలీలకు ఒక సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఆ పథకం అతీగతీ లేదని, మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఈ రోజు రైతులను అరిగోసలు పెడుతున్నారని విమర్శించారు. ఆటో కి పైసలిచ్చి పంపిస్తే ఎన్ని యూరియా బస్తాలు కావాలంటే అన్ని బస్తాలు గడప వద్దకు వచ్చేవని, ఈ ప్రభుత్వ పనితీరుతో నేడు రైతులు యూరియా బస్తాల కోసం క్యూ లైన్లు కట్టాల్సి వస్తుందని, యాపుల పేరుతో సాకులు చూపించి రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతుందన్నారు. యూరియా పంపిణీ పై యాపుల విధానాన్ని ఎత్తివేయాలని, రైతులకు సౌకర్యంగా యూరియా అందించాలన్నారు. రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతులకు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అందించిన ఏ ఒక్క పథకం కానీ ,సౌకర్యాలు కానీ కల్పించటం లేదని, ఇది ప్రజలకు పనికొచ్చే పాలన కాదని, రైతు వ్యతిరేక పాలన అని, ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని రైతులను ఆదుకోవాలని, రైతులకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో కలిసొచ్చే పార్టీలతో, ప్రజా సంఘాలతో, రైతు సంఘాలతో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బలమైన రైతు ఉద్యమాన్ని ఏర్పాటుచేసి ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కోటి లింగాల సాక్షిగా.. నిధుల "మాయా"జాలం?

**- దేవుడి సొమ్ముమింగిదేవరూ**

**- హుండీ ఆదాయం ఎటు పోతుందో?**

**- అధికారుల మోనం వెనుక మర్మమేమిటి?**

ఇల్లందు , ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



"ధర్మం రక్షతి రక్షితః" ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందనేది వాస్తవం. కానీ ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని పొలంపల్లి కోటిలింగాల ఆలయ విషయంలో ఈ సూక్తి మరుగున పడిపోతోందనీ స్పష్టమవుతుంది. శతాబ్దాల చరిత్ర, వేలాది మంది భక్తుల విశ్వాసం ఉన్న ఈ క్షేత్రంలో.. భక్తులు భక్తితో సమర్పించే కానుకలు ఏమవుతున్నాయన్నదే అర్థం కానీ ప్రశ్నగా మారింది. భక్తి వెల్లివిరిసే చోట పారదర్శకత లోపించడం భక్తులను కలచివేస్తోంది.

### - ఆదాయం లక్షల్లో.. అభివృద్ధి శూన్యంలో?

ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుండి భక్తులు పోటెత్తుతారు. "పత్రం పుష్పం ఫలం తోయం" అని భక్తులు తమ శక్తి కొలది స్వామివారికి కానుకలు సమర్పిస్తారు. అయితే ఈ హుండీ ఆదాయం ఎక్కడికి వెళ్తోంది? ఎవరు లెక్కిస్తున్నారు? అన్నది ఇప్పటికీ మిలియన్ డాలర్ల ప్రశ్నే. ఆలయానికి వచ్చే భక్తులకు కనీసం తాగునీరు, శుభ్రమైన పరిసరాలు, సరైన రహదారి సౌకర్యం లేకపోవడం గమనార్హం. "జన సేవయే జనార్ధన సేవ" అని నమ్మి భక్తులు ఇచ్చే నిధులు, కనీసం భక్తుల సౌకర్యాలకైనా ఖర్చు కాకపోవడం శోచనీయం.

### - అధికారుల ఉదాసీనత - భక్తుల ఆవేదన

ఆలయం దేవదాయ శాఖ పరిధిలో ఉందా? లేక గ్రామ పంచాయతీ పర్యవేక్షణలో ఉందా? అన్న విషయంలో స్పష్టత కరువైంది.

### - లెక్కలు లేని హుండీ ఆదాయం?

దశాబ్దాలుగా హుండీ తెరుస్తున్నప్పటికీ ఒక్కసారి కూడా అధికారికంగా లెక్కలను ప్రజల ముందు ఉంచిన దాఖలాలు లేవనీ తెలుస్తుంది. ఆ ఆదాయాన్ని ఎవరైనా జేబులో వేసుకుంటున్నారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.



### - ఆడిట్ ఏది?

ఒకవేళ పంచాయతీ పరిధిలో ఉంటే, ఆ నిధులను ఏ అభివృద్ధి పనులకు వాడారు? గ్రామ సభల్లో ఆ లెక్కలు ఎందుకు పెట్టడం లేదు? "అన్యాయార్జితం విత్తం దశవర్షాణి తిష్ఠతి" అన్యాయంగా సంపాదించిన సొమ్ము పదేళ్లకు మించి ఉండదు. దేవుడి సొమ్ము విషయంలో పారదర్శకత లేకపోతే అది పాపంగా పరిణమిస్తుందని భక్తులు హెచ్చరిస్తున్నారు.

### - భక్తుల విశ్వాసంతో ఆటలాడొద్దు?

మొక్కులు తీర్చుకోవడానికి వచ్చే భక్తులు తమ కష్టార్జితాన్ని దేవుడికి సమర్పిస్తారు. ఆ నిధులు స్వామివారి సేవకు, ఆలయ అభివృద్ధికి ఖర్చు కావాలి. "దేవుడి సొమ్ము తింటే అరగదు" అని నమ్మే భక్తుల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే పాలకులు స్పందించాలనీ భక్తులు కోరుతున్నారు. పారదర్శకత లేని నిర్వహణ వల్ల పవిత్ర క్షేత్రంపై భక్తుల్లో అనుమానాలు పెరగడం విచారకరం.

### - తక్షణమే విచారణ చేపట్టాలి

లింగాల ఆలయంలో జరుగుతున్న ఆదాయము పక్కదారి పడుతున్న విషయంపై ఇటు ప్రభుత్వం.. అటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోటిలింగాల ఆలయ నిధులపై స్పెషల్ ఆడిట్ నిర్వహించాలని, గత కొన్నేళ్లుగా వచ్చిన ఆదాయం ఎం? ఖర్చు పెట్టింది ఎం? అనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. సత్యం వద.. ధర్మం చర.. సత్యాన్ని పలకండి, ధర్మాన్ని ఆచరించండి.ఆలయ నిర్వహణలో నిజాయితీని ప్రదర్శించి, భక్తుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. లేనిపక్షంలో భక్తుల ఆగ్రహం పోరాటంగా మారే ప్రమాదం లేకపోలేదు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఆక్రమణకు గురైన మొండికుంట చెరువు

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదు అంటూ**

**వాపోతున్న బాధితులు**

టేకులపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



టేకులపల్లి మండలం కొత్త తండా (జి) పంచాయతీ పరిధిలోని మొండికుంట చెరువు ఆక్రమణకు గురైనట్టు పలువురు రైతులు ఆరోపిస్తూ టేకులపల్లి తహసిల్దార్ కు సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకుని దాఖలాలు ఉన్నాయని వారు ఆరోపించారు 60 సంవత్సరాల నాటి చెరువు అక్రమణాలకు గురై కూచించుకుపోతుందని చెరువు కింది రైతులు తెలిపారు సదరు వ్యక్తి లెవెలింగ్ ట్రాక్టర్ తో దున్ని తన పంట పొలంలో చాలావరకు కలుపుకున్నారని వాదనలు చెరువు కింది రైతులు ఆపోతున్నారు కావున ఇప్పటికైనా టేకులపల్లి తాసిల్దార్ సంబంధిత అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా రైతులు కోరుతున్నారు.



# నవ సమాజానికి స్ఫూర్తి ప్రదాత సంత్ సేవాలాల్

**- నేడు మహారాజ్ 287వ జయంతి**

**- తండాల్లో మిన్నంటనున్న వేడుకలు**

**- బంజారా సంస్కృతిని కాపాడుకుందాం..**

**- సేవా మార్గంలో పయనిద్దాం..**

ఇల్లందు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



బంజారాల ఆత్మగౌరవ ప్రతీక, అహింసా మూర్తి, సమాజ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అడవి బిడ్డల అభ్యున్నతి కోసం, సమాజ ధర్మ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సేవాలాల్ మహారాజ్ చూపిన బాట నేటి ఆధునిక సమాజానికి ఎంతో ఆదర్శప్రాయం.

### - సమ సమాజ స్థాపనే లక్ష్యం

పోటీ ప్రపంచంలో బంజారా జాతి వెనుకబడిపోకుండా, సేవాలాల్ మహారాజ్ ఆలోచనా విధానాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. "సేవా మార్గమే.. క్షేమ మార్గం" అని చాటిన ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కులమతాలకు అతీతంగా సమ సమాజ స్థాపనకై ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. తండాల అభివృద్ధి, విద్యావంతులైన యువత భాగస్వామ్యంతోనే జాతి పురోభివృద్ధి సాధ్యమనేది వాస్తవం.

### - ఆచారాలను గౌరవిద్దాం.. అపశ్రుతులకు తావివ్వద్దు!

సంత్ సేవాలాల్ జయంతి అంటే కేవలం సంబరం మాత్రమే కాదు అదొక ఆధ్యాత్మిక దీక్ష. ఈ క్రమంలో జయంతి వేడుకల నిర్వహణపై సమాజ పెద్దలు పలు సూచనలు చేస్తున్నారు.

### - .. భోగ్ బండారో విశిష్టత

మహారాజ్ జయంతిని ఆధ్యాత్మిక మార్గంలో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి. తండా పెద్దలు, సాధు సంతుల సమక్షంలో భోగ్ బండారో కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించాలి. నియమ నిబద్ధత : దేవాలయానికి వెళ్లేటప్పుడు మనం ఎంత భక్తిశ్రద్ధలతో ఉంటామో, సేవాలాల్ జయంతి వేడుకల్లోనూ అదే పవిత్రతను పాటించాలి. స్నానం ఆచరించి, శుభ్రమైన వస్త్రధారణతో పాల్గొనాలి.

### - దురలవాట్లకు దూరం

జయంతి వేడుకల సమయంలో మద్యం సేవించడం, మాంసాహారం భుజించడం వంటివి సేవాలాల్ బోధనలకు విరుద్ధం. చెప్పులు ధరించి వేదికలపైకి వెళ్లడం, అపవిత్రంగా ఉండటం వంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలి.పాశ్చాత్య ధోరణి వద్దు.. బంజారా సంస్కృతే ముద్దుఇటీవల కాలంలో చాలా చోట్ల అధికారులు, నిర్వాహకులు అవగాహన లేక కేకులు కట్ చేయడం వంటి పాశ్చాత్య పోకడలకు పోతున్నారు. ఇది బంజారా ఆచారాలకు భిన్నమైంది.



మన భాష, మన వేషధారణ, మన సంస్కృతే మన గుర్తింపు. దీన్ని కాపాడుకుంటూనే సేవాలాల్ మహారాజ్ కి నిజమైన నివాళులర్పించాలని జాతి పెద్దలు కోరుతున్నారు.

### - మహారాజ్ దివ్య సూక్తులు యువతకు స్ఫూర్తి మంత్రాలు

"రక్యా కసో.. ధర్మ రాకో" (నిజాయితీగా ఉండు.. ధర్మాన్ని కాపాడు)"చోరి మత్ కరో.. లబాడి మత్ కరో" (దొంగతనం చేయకు.. అబద్ధాలు ఆడకు)"జీవ హింస పాపం.. ప్రకృతిని ప్రేమించు" "నీ సంస్కృతి నీ గుర్తింపు.. దాన్ని ఎన్నటికీ వదులుకోకు" అంకితభావంతో ముందుకు..సేవాలాల్ మహారాజ్ చూపిన బాట ఒక వెలుగు బాట. నేటి యువత సేవాలాల్ స్ఫూర్తితో విద్యావంతులుగా మారి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. అదే సమయంలో మన తండాల ఐక్యతను చాటుతూ, సేవా మార్గంలో ప్రయాణించాలి. ఈ జయంతి వేడుకలు కేవలం వేడుకలుగా మిగిలిపోకుండా, ప్రతి బంజారా బిడ్డలో ఒక నూతన ఉత్తేజాన్ని నింపాలి."జై సేవాలాల్.. జై బంజారా" "సేవాలాల్ మహారాజ్ చూపిన బాట మన సమాజానికి శిరోధార్యం. ఆయన ఆశయాలకై అంకితభావంతో పనిచేద్దాం బంజారా సంస్కృతిని కాపాడుకుందాం."

## స్వామివారికి వెండి కవచం వితరణ

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త): అశ్వారావుపేట పట్టణంలోని కోనేటిబజార్‌లో వేంచేసి ఉన్న శ్రీ



స్వయంభు శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారికి స్థానిక బంగారు దుకాణ యజమాన్ని వెండి కవచాన్ని వితరణగా అందజేశారు. పట్టణంలోని దేవి జ్యూయలర్ షాప్ యజమాన్ని సోమిశెట్టి శ్రీనివాసులు దంపతులు విశ్వేశ్వర స్వామివారికి రూ.4లక్షల విలువ చేసే వెండి కవచాన్ని తయారు చేయించి ఆదివారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ క్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## గట్టు పోతురాజు జాతరలో పాల్గొన్న ఎసఐ

అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త): అశ్వారావుపేట మండల పరిధిలోని తిరుమలకుంట కాలనీలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ గట్టు పోతురాజు స్వామి వారి 16వ



వార్షికోత్సవ జాతర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ వేడుకల్లో భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా స్థానిక ఎసఐ యయాతి రాజు జాతర ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి.

## శివాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటి ప్రత్యేక పూజలు

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నపురెడ్డిపల్లి లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే జరిగిన చెన్నా రాయుడు సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సర్పంచ్ లకావత్ లక్ష్మి ,ఉప సర్పంచ్ మారగాని అశోక్, చెరుకూరి రవి, కృష్ణారెడ్డి, చిన్నం రామకృష్ణ, గాదె లింగయ్య, చల్ల రమేష్ గోనుగుంటి రాఘవులు,లకావత్ సత్యా ,వెంకటేశ్వర్లు,శంకర్,చిట్టి బొమ్మల కోటి తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జన్మకు సార్థకత

### ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### ప్రజలపై శివానుగ్రహం ఉండాలి వైరా తహసిల్దార్ సురేష్ బాబు

వైరా రూరల్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జన్మకు సార్థకత లభిస్తుందని వైరా తహసిల్దార్ సురేష్ బాబు అన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో ఉన్న సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రాత్రి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్ఆర్ఐ కొండబట్ల దీనాబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



మహా అన్నదాన కార్యక్రమాన్ని తహసిల్దార్ సురేష్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. శివరాత్రి సందర్భంగా విప్పలమడకలో శివ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలపై శివానుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు. ప్రస్తుత పాలకవర్గం ఆధ్వర్యంలో విప్పల మడక గ్రామం ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షి ంచారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ సురేష్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, కొల్లికొండ వీరభద్రరావు, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, ప్రవాసాంధ్రుడు కొండబట్ల దీనబాబు, కొండబట్ల పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన వైరా నూతన కౌన్సిలర్లు

వైరా టౌన్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మరియు



రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ కె విశ్వనాథము ను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన వైరా మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్లు, ఆరో వార్డు కౌన్సిలర్ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ, డాక్టర్ కాపా మురళీకృష్ణ దంపతులు. ఏడవ వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రావణి రత్నాకర్ దంపతులు, 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాం బాబు దంపతులు, ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ నూతన కౌన్సిలర్స్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శివరాత్రి పర్వదినం

### హర హర మహాదేవ శంభోశంకర

దమ్మపేట, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త): దమ్మపేట మండలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఆదివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈక్రమంలో మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రం దమ్మపేట అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో, వడ్లగూడెంలో స్వయంభుగా వెలసిన దుర్గామల్లేశ్వర స్వామి గట్టు దేవాలయంలో, గుర్వాయిగూడెం గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి పురాతన దుర్గేశ్వర స్వామి ఆలయంలో, దమ్మపేటలోని గాయత్రీ ఆశ్రమంలో గల అరుణాచలేశ్వర ఆలయంలో అనేక మంది భక్తులు తెల్లవారుజామునుండే ఆలయాలకు చేరుకున్నారు. దీంతో ఆలయాల వద్ద భక్తుల కోలాహలం నెలకొన్నది. భక్తులు శివనామ స్మరణతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. పలువురు భక్తులు ఉపవాసాలు ఆచరించి భోలాశంకరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీలు భక్తులకు పలు ఏర్పాట్లు చేశారు.




## హరహర మహదేవ్!!

### శివాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

### దుర్గామల్లేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేటలో పలు శివాలయాల్లో ఆదివారం భక్తులు పోటెత్తారు. మండల కేంద్రం అశ్వారావుపేటలోని కోనేటి బజార్‌లో గల శివాలయం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో గల ఆలయాల్లో భక్తులు తెల్లవారుఝామునుండే విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో శివునికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరపగా ఆలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం మల్లేశ్వరస్వామి దేవాలయం, తిరుమలకుంట పోతురాజు స్వామి ఆలయం, వినాయకపురం ఆలయాలకు భక్తులు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకొని !!ప్రసాదాలను స్వీకరించారు. పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివార్లకు అభిషేకాలు, అలంకరణలు వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి నిర్వహించే కల్యాణ మీజుతిత్స వాశ్రీనికి ఆయా ఆలయ కమిటి నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):



బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఉప సర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంజారా కాలనీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ ఆంగోతి శ్రీను మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ గిరిజన ప్రజలకు ఆరాధ్య దైవం, లంబాడీలను అహింసా వాదం వైపు నడిపించిన దర్శనికుడు, బ్రహ్మచర్య నిష్టను ఆచరించి ఎంతోమంది గిరిజనులను ఆకర్షించి వ్యక్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని గిరిజనులకు ఆరాధ్య దైవమైనా ఆయన జయంతి వేడుకలను బంజర సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇస్లావత్ వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీను, లావుడియా బాలాజీ, పోలయ్య, లక్ష్మయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

## కట్టా స్వరూప రాణి ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

వైరా టౌన్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో విజయం సాధించిన. బిఆర్ఎస్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణిని ఆదివారం వారి నివాసం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లక్ష్మీబాయి, ఆదూరి రాధా ఆధూరి ప్రేమ్ బానోత్ రాము, కెలోత్ నరసింహారావు, చాట్ల దానియేలు,దేవరపల్లి కాంతారావు,భుక్య దేవాల,మూడు ఉపేంద్ర,బిరోతు సుధాకర్, పమ్మి సాయి,బానోత్ మణి కంట,మురళితదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో పోటెత్తిన స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం

### తెల్లవారుజాము నుండి భక్తులు పుణ్య స్థానాలు పూజలు

*వైరా రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

వైరా మండలం స్నానాల లక్ష్మీ ్మపురం శ్రీ రామలింగేశ్వర స్వామి పురాతన దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైపూజలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతుంది లక్ష్మీ ్మపురంలో త్రేతా యుగంలో సాక్షాత్తు శ్రీ రామచంద్ర స్వామి వారు వైరా నది మీదుగా వెళుతూ ఈ గ్రామ వద్ద నదిలో శివలింగం ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారని ప్రతీక ఇక్కడ వైరా నదిలో లక్షలాదిమంది భక్తులు స్నానాలు ఆచరించడం వలన స్థానాల లక్ష ్యం పురం గ్రామం గా పేరు వచ్చింది ఇక్కడ శివకేశవ స్వాములు ఒక చోట కొలువై ఉండటం వలన ఈ ఆలయం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం గా ప్రసిద్ధి చెందింది ఆదివారము నుంచి ఐదు రోజులు పాటు శివరాత్రి జాతర జరగనుంది తెల్లవారుజామున మూడు గంటల నుండి భక్తుల పుణ్య స్థానాలు ఆచరించి పూజలు నిర్వహించారు తెల్లవారుజాము న, 2 గంటల నుండి స్వామివారికి మంగళ వాయిద్యాలు సుప్రభాత సేవ అభిషేకాలు అష్టోత్తర మహన్యాస పారాయణం మూల మంత్రం హోమాలు రుద్ర హోమం మృత్యుంజయ హోమం నిర్వహించారు భక్తులచే ఆలయ ప్రాంగణం శంభో శివ శంభో అంటూ మారుమొగింది. పర్వదినం పురస్కరించుకొని మండలంలోని ఆలయాలను కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నాలుగైదు మండలాల నుండి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రం పరుస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దారు భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. స్థాన ఘట్టాల దగ్గర మహిళా భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించారు ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డఉషారాణి సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఏర్పాట్లును ఘనంగా నిర్వహించారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దంపతులు శివపార్వతుల కళ్యాణ పీటలపై కూర్చోనున్నారు శివరాత్రి పురస్కరించుకొని వైరా సీఐ వెంకటప్రసాద్ ఎస్ఐ పుష్పాల రామారావు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆటంకం లేకుండా భక్తులు ఆయా ప్రాంతాల నుండి స్థానాల లక్ష్మీ ్మపురానికి చేరుకోవలసిన రూట్ లను పకడబందిగా నిర్వహించారు



## కోటిలింగాల జాతరకు భారీ స్థాయిలో భక్తులు

### తెల్లవారుజాము నుండి క్యూలైన్లువిస్తృత ఏర్పాటు చేసిన అధికారులు

*కారేపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మహాశివరాత్రి సందర్భంగా సింగరేణి మండలం పోలపల్లి పంచాయతీ పరిధిలో గల కోటిలింగాల శివాలయంలో ఈ స్థాయిలో భక్తులు శివలింగాన్ని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. శివరాత్రి పురస్కరించుకొని సుప్రసిద్ధ కోటిలింగాల దివ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. కోటిలింగాల వాగు వద్ద కాకతీయుల నుండి శివుడు స్వయంభువుడిగా కొలువు తీరాడు. ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం, 3088 శివలింగాలు నాగేంద్రుడు వంటి ఆకృతలతో ప్రతిష్టించి ఆలయ విశిష్టతను ఇనుమడింప చేశారు. ఆలయ కమిటీ భక్తులు కోసం చలువ పందిళ్లు వేశారు. ప్రతి సంవత్స రం శివరాత్రి రోజున ప్రారంభమైన ఈజాతర నిర్విరామంగా మూడు రోజుల పాటు కొనసాగుతుంది. గత కొన్ని సంవత్స రాంగా పోలంపల్లికి చెందిన గిరిజనులే జాతరకు సంబందించి ఏర్పాట్లు చేస్తారు. ఇంజక్షన్ కోటిలింగా లుగా ప్రసిద్ధి చెందిన వైపక్షేశంలో భక్తులు తే సమీపంలోని బుగ్గవాగు తలస్థానాలు ఆవరించి త్తు శివలింగాన్ని సందర్శిచుకోని ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది. శివరాత్రి రోజున వందలాది మంది భక్తులు ఎండలోనే నిల్చని శివలింగాన్ని దర్శించాల్సిన పరిస్థితి ఉండడంతో ప్రత్యేకంగా టెంటు లు ఏర్పాటు చేశారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే కారేపల్లితో పాటు ఇల్లందు, బయ్యారం, కామేపల్లి మండలాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఓం నమఃశివాయ స్మరణతో మారుమోగింది. భక్తులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు లతోపాటు పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. దీంతో శివ దర్శనానికి వచ్చిన భక్తులు ఎండ వేడిమిని తట్టుకునే విధంగా క్యూ లైన్ వద్ద టెంట్లు ఏర్పాటు చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సతీమణి లలిత కూతురు చందన ల తోపాటు ఆలయ కమిటీ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల కారేపల్లి సర్పంచ్ వీర ప్రతాప్ తోని పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరాలాల్ దుబ్బ తండా సర్పంచ్ ఆంగోత్ మాతృనాయక్ మల్లెల నాగేశ్వరరావుసురేందర్ మనియార్ ధారావత్ భీముడు కిలారి లక్ష్మీ ్మ అప్పారావు లు ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా కారేపల్లి రూరల్ సీఐ నునావత్ సాగర్ ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది శాంతి భద్రతల పర్యవేక్షణ నిర్వహించారు. సింగరేణి మండల ప్రజలకు ఇబ్బందులుసింగరేణి మండలం నుండి వచ్చే భక్తులకు మాత్రం పేరుపల్లి నుండి కోటిలింగాల ఆలయ సమీపానికి మరో రహదారి సౌకర్యం ఉన్నా ఆలయం పక్కనే బుగ్గ వాగు ఉండడం తో దాటి ఆలయానికి వెళ్లడానికి ఇబ్బంది కలుగుతోంది. దీనితో ఈ బుగ్గ వాగుపై నిర్మించిన చిన్న చెక్ డ్యామ్ మీదుగా, ఏరు అవతలకు వెళ్లి పొలాల్లో నుండి భక్తులు ఆలయానికి నడిచి వెళ్తున్నారు. ఈ ఏటి పై చిన్న బ్రిడ్జి నిర్మిస్తే కోటిలింగాలకు వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ చిన్న బ్రిడ్జి నిర్మించడం వలన భక్తులకు చాలా పెద్ద ప్రయోజనం జరుగుతుంది. బ్రిడ్జి నిర్మాణానికి కోట్లాది రూపాయలు కూడా అవసరం లేదు. కొన్ని లక్షల రూపాయలతో పూర్తయ్యే ఈ చిన్న బ్రిడ్జి కోసం ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోటిలింగాల ఆలయం సమీపంలో బ్రిడ్జి నిర్మిస్తే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనడంలో సందేహం లేదు.



## కామేపల్లి లో వైభవంగా శివకళ్యాణ మహోత్సవాలు

*కామేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*

ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణ మహోత్స వాలను ఆదివారం కామేపల్లిలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా మందిరంలో శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం, మూల మంత్ర హోమం భక్తులచే స్వయంగా నిర్వహించా రు. అనంతరం బాల త్రిపుర సుందరి ఇ ష్టకామేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగణం లో అవధానులు బలగం భార్గవ శర్మ, రామకృష్ణ శాస్త్రి, నరసింహా శర్మ తదితరు ల అర్చకులుచే భక్తుల ఓంకార నామస్మ రణ మధ్య శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాల య కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, దమ్మాలపాటి శివాజీ, సాయికుమార్, రఘు, కేశగాని నాగయ్య, బండారు వీర రా ఘవులు, శేషారావు, పోరుండ్ల నెహ్రూ, వెం కటేశ్వర్లు, అయ్య దేవర రాంబాబు, కోటగిరి రాము, రవి, మనోజ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.










## స్నానాల లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతుల ప్రత్యేక పూజలు

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి,**

**2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని పరమ శివుడిని వేడుకున్నా**

*వైరా రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ఆదాయ వనరులు పెరిగి,, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుప ్డాలనిఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కఆకాంక్షి ంచారుప్రపంచంతో పోటీపడి స్థాయిలో తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి!!! త్రి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను దాటి స్థాయిలో అభివృద్ధిచెందాలనిఆపరమశివుని వేడుకున్నట్లు తెలిపారు.!! మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీ ్మపురం గ్రామంలోని ప్రసిద్ధశ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన దర్శించు కున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**

రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆపరమశివుడిని ప్రార్థించినట్లు భట్టి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆదాయ వనరులను పెంచడమే కాకుండా, ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

**భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం**

స్నానాల లక్ష్మీ ్మపురం క్షేత్రంపై భక్తులకు ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ఆయన గుర్తుచేశారు. ఇక్కడి నదిలో స్నానమాచరించి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకమని అన్నారు. స్నానాల లక్ష్మీ ్మపురంలో మూడు రోజుల పాటు జరిగే తిరునాళ్లకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేసింది అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు పోటెత్తే భక్తుల కోసం ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈ పర్వదినం సందర్భంగా పరమశివుడ్ని దర్శించుకుని అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు వైరా మండలంలోని స్నానాల లక్ష్మీ ్మపురం గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి దంపతులకు డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్రాయలనాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల ఘనస్వాగతంపలికారు. అనంతరందేవాలయానికి చేరుకున్న వారికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించారు. మహాశివరాత్రి పుణ్యకాలం సందర్భంగా భట్టి విక్రమార్క దంపతులు రామలింగేశ్వర స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. లోకకల్యాణం కోసమే ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పురోగతి పనుల పరిశీలన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయ ఆవరణలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఆయనక్షేత్ర స్థాయిలోపరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్నానాల ఘాట్, కళ్యాణ మండపం, రథశాల పనులతో పాటు వైరా నదిపై నిర్మించిన రిటైనింగ్ వాల్‌ను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం నిర్మిస్తున్న చిన్న ఫంక్షన్ హాల్ భవిష్యత్తులో శ్రీ రామలింగేశ్వర స్వామి భక్తులతో పాటు వైరా పరిసర గ్రామాలకు చెందిన సుమారు 50 వేల మంది ప్రజలకు ఎంతో ఉపయోగపడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మూడు రోజుల పాటు సాగే తిరునాళ్లలో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, వివిధ స్టాల్స్, జాయింట్ వీల్‌ను ఆయన సందర్శించారు. తిరునాళ్లకు విచ్చేసిన భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడగా, చిరునవ్వుతో వారితో కలిసి ఫొటోలు దిగి సందడి చేశారు.



## భక్తులతో కళకళలాడిన శివాలయాలు..

**- దేవాలయాల్లో మహా అన్నప్రసాదాలు...**

**- హాజరై ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునుండే శివాలయాలు హరహర శంభో శంకర మహాదేవ అంటూ శివనామస్మరణతో భక్తులతో దేవాలయాలు మార్మోగాయి. కాకతీయుల కాలంనాటి చరిత్ర గల దేవాలయాల్లో ఈ పండుగ సందర్భంగా సుందరంగా తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలోని శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మండలంలో సదాశివుని పాలెం, తుంబూరు, కాకర్లపల్లి, గంగారం 15వ గిరిజన బెటాలియన్లు, బేతుపల్లి, యాతాలకుంట, రుద్రాక్ష పెల్లి, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తునహాజరై ప్రత్యేక పూజలు చేసి శివనామస్మరణలతో మార్మోగాయి. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని రాత్రి కనుల పండగ వేదమంత్రాలు మధ్య అర్చకులు



నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. పలు శివాలయాల్లో ఈ సందర్భంగా మహాన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై మహా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రిళ్ళు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. 15వ బెటాలియన్ లో కమాండెంట్ అంజయ్య, బేతుపల్లిసర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో ఏం సూర్ లో శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు.



## శివ నామంతో మారుమ్రోగిన శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం

**కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కాశ్మీర మహా దేవక్షేత్రం (అప్పయ్యస్వామి) దేవస్థానం నందు ఆలయ కమిటీ మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున



3:00 నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రుద్రాభిషేకం, పాలాభిషేకం పంచమృతాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కల్లూరు మున్సిపల్ కమిషనర్, పొంగులేటి మహేందర్ రెడ్డి దంపతులు, శ్రీనివాస్ రెడ్డి (బుగ్గల రెడ్డి) దంపతులు, పెద్దబోయిన సాయి దంపతులు, జాబిశెట్టి శీనివాసరావు దంపతులు, జాబిశెట్టి హాస్పటల్ డాక్టర్ గౌతమ్ దంపతులు, జాబిశెట్టి శ్రీనివాసరావు దంపతులు, పెద్ద బోయిన చలపతిరావు ( వెంకీ) దంపతులు, పాల్గొన్నారు. తదుపరి భక్తుల సహాయార్థం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు, సురేష్ శర్మ, బృందం పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించటం జరిగింది.

## నేడే మున్సిపల్ చైర్మన్ మహా పట్టాభిషేకం...

**- సుప్రీం తీర్పే తుది నిర్ణయం...**

**- ఏ రాణికి దక్కనుందో పీఠం...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీలకు నామినేషన్లు, ఎన్నికలు, రెండు ఘట్టాలు దిగ్విజయంగా పూర్తికాగా మూడో ఘట్టమైన నేడు చైర్మన్, వైస్ చైర్మన్ ల పట్టాభిషేకం జరగనుంది. ఎన్నికలు ఫలితాలు అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన కౌన్సిలర్లను క్యాంపులలోకి తీసుకెళ్లి చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపికపై క్యాంపుల సమావేశంలో చర్చలు జరుగుతున్నాయి. చైర్మన్ పీఠం కోసం ఎవరికి వారు తమ అనుచరుల ద్వారా పావులు కదుపుతున్నారు. ఎవరు ఏమి జరిపిన తుది నిర్ణయం ఆ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే దే నిర్ణయమే తుది తీర్పు సుప్రీమ్ గా అధిష్టానం పేర్కొంటుంది.

**- రాణులు మహారాణులు..**

సత్తుపల్లి నియోజకవర్గంలో 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సత్తుపల్లి చైర్మన్ గిరి జనరల్ మహిళకు కేటాయించగా, కల్లూరు మున్సిపల్ చైర్మన్ గిరి ఎస్టీ జనరల్ కేటాయించారు. సత్తుపల్లిలో జనరల్ మహిళ చైర్మెన్ పీఠాన్ని అధిరోహించగా, కల్లూరు లో ఎస్టీ జనరల్ పురుష అభ్యర్థి చైర్మన్ కాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. సత్తుపల్లి చైర్మన్ గిరివిషయంలో ముగ్గురు మహిళలు ప్రధానంగాపోటీపడుతుండగా వీరిని ఎంపిక చేయటంలో కాస్త అధిష్టానానికి తలనొప్పిగా తయారవుంది. ఎవరికివారు చైర్మన్ పీఠం కోసంపావులుకదుపుతున్నారు. హైదరాబాద్ క్యాంపు లో విజయం సాధించిన కౌన్సిలర్ సభ్యులందరూ అక్కడి నుంచే తమ ప్రయత్నాల్ని ముమ్మరం చేశారు. మూడో వార్డు నుంచి గెలుపొందిన బొంతు సుమలత, కుటుంబీకులు పూర్వం నుండి కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ వస్తున్నామని వారి కుటుంబీకులు చైర్మన్ పీఠం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా ఆరో వార్డు నుంచి నాలుగోసారి విజయం సాధించి, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గా ఐదేళ్లు అనుభవించి, మున్సిపాలిటీ పై పట్టు సాధించిన తోట సుజలా రాణి ఈసారి ఎలాగైనా పీఠాన్ని అధిరోహించాలని, తమ పావులు కదుపుతున్నారు. అలాగే 22వ వార్డు నుండి గెలుపొందిన ఎండి రెహనా బేగం, రెండు దపాల్ గా కౌన్సిలర్ గా విజయం సాధించానని చైర్మన్ పీఠం ఈసారి దక్కించుకోవాలని తీవ్రంగా కృషిచేస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా తుది నిర్ణయం స్థానిక ఎమ్మెల్యే ది కావడంతో వారు ఎటువైపు మొగ్గు చూపు తారో ఏ రాణి పీఠం అధిరోహించనుఉందో నేడు తేలనుంది.










## మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15:**



మహాశివరాత్రి సందర్భంగా మణుగూరులోనీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మణుగూరు వాసవీ క్లబ్ ఆద్వర్యంలో ఆదివారం ఆదివారం భక్తులకు ఉచిత మజ్జిగ, పులిహోర ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పుర ప్రముఖులు, ఎస్ కే టీ గ్రూప్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, సభ్యులు ఐపీసీ లు బండారు నర్సింహారావు, చిట్టూరి శేషుబాబు, చిత్తలూరి రమేష్ బాబు, వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి గౌరీ శంకర్, సెక్రటరీ సముద్రాల కిషోర్, మోహన్ రావు, సంకా శ్రీనివాసరావు, దోసపాటి ధర్మారావు, కంకటాల సాయి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

– భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

– అన్ని ఏర్పాట్లు చేసిన పంచాయతీ, పోలీస్ శాఖ అధికారులు

**పినపాక,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని



మండల వ్యాప్తంగా శివాలయాలు ఆదివారం భక్తులతో కిక్కిరిసాయి. తెల్లవారుజాము నుంచే గోదావరి నది పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు శివాలయాలలో అభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాలు స్వీకరించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చింతల బయ్యారం శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నీలకంటేశ్వరునికి అభిషేకాలు హారతులు సమర్పించారు. నదిలో స్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పంచాయతీ శాఖ అధికారులు ఇ బయ్యారం పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అత్యవసర సేవల నిమిత్తం వైద్య శాఖ సిబ్బంది సైతం ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉన్నారు. స్వామి సేవకు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా కాకతీయుల కాలంలో నిర్మించిన మరో శివాలయం అయిన సీతంపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో భక్తులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. స్వామి దర్శనం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం సైతం ఏర్పాటు చేశారు. గొట్టేళ్ళ దుగేపల్లి గ్రామంలో గల శివాలయాలకు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తుల రద్దీతో ఆలయాలు కిక్కిరి సాయి. భక్తులుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు కమిటీ సభ్యులు ముందుగానే ఏర్పాటు చేశారు. గోదావరి నది వద్ద స్థానాల ఆచరించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ లు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆదివారం రాత్రి శివపార్వతుల కళ్యాణానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయల ప్రాంగణంలో తిరుణాల జాతర, సాంస్కృతిక కార్యక్రమాలు ను కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. జాగరణ చేసే భక్తులు సాంస్కృతి కార్యక్రమాలు తిలకించి, గోపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి అన్న ప్రసాదాలు స్వీకరిస్తారు.

# కూసుమంచి శివాలయం అభివృద్ధి నా బాధ్యత..

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### మహాశివరాత్రి సందర్భంగా కూసుమంచి శివాలయంలో మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు

***కూసుమంచి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :***

మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు ఆదివారం తమ ముద్దుల మనుమరాలు మైరాతో చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఉమ్మడి జిల్లాలోనే ప్రసిద్ధ శైవక్షేత్రం అయిన కూసుమంచి శివాలయాన్ని సందర్శించి, పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మనుమరాలు మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షి స్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూసుమంచి శివాలయంలో పూజల అనంతరం భక్తులనుద్దేశించి మాట్లాడుతూ శివాలయం అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే శివాలయం అభివృద్ధికి రూ.3కోట్ల 30లక్షల నిధులు మంజూరై ఉన్నాయని, త్వరలోనే ఆలయ అభివృద్ధిపనులు ప్రారంభమవుతాయన్నారు. శివాలయం వద్ద మంచినీటి సమస్య ఉందని శివస్వాములు, ఆలయకమిటీ బాధ్యులు మంత్రికి తెలపగా త్వరలోనే లక్షలీటర్ల సామర్థ్యంతో మంచినీటి ట్యాంక్ నిర్మించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి..**

“మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను“ అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీకాంతానాయకేశ్వరీ సహిత శ్రీవైద్యనాధస్వామి కళ్యాణోత్సవం

***నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:***

మహాశివరాత్రి పర్వ దినోత్సవంను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామం నందు గల శ్రీవైద్యనాధస్వామి దేవాలయం నందు మహాశివరాత్రి పర్వదినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకాంతానాయకేశ్వరీ సహిత శ్రీవైద్యనాధస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు దేవాలయంను సందర్శించి అత్యంత భక్తి, శ్రద్ధలతో పూజలు చేసారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పరమేశ్వరుడుని దర్శించుకున్నారు. శ్రీవైద్యనాధస్వామి దేవాలయం ప్రక్కన గల కత్తువవాగులో భక్తులు మైల స్నానాలు పూర్తి చేసుకున్నారు. అలాగే, శ్రీవైద్యనాధస్వామి దేవాలయంను భక్తులు సందర్శించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఓం నమశివాయ, హరహర మహదేవ, శివోహం అంటూ భక్తులు చేసిన శివనామ స్మరణతో దేవాలయ పరిసరాలు మారుమ్రోగాయి. శ్రీస్వామి వారి కళ్యాణోత్సవంను ఆదేవాలయం అర్చకులు పురాణం దివాకర్, పురోహితులు జక్కేపల్లి పాపయ్యశాస్త్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్థానిక గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ౖ భక్తులకు పులిహోర పంపిణీ చేసారు. అలాగే, స్థానిక పట్టణ, మండల అర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, ఆయా సంఘంల నాయకులు కొత్త రమేష్, యర్ర నాగేశ్వరరావు, మాటూరు సుబ్రమణ్యం, వాసవి క్లబ్ ప్రతినిధులు భక్తులకు పులిహర, మజ్జిగ పంపిణీ చేసారు. అంతేకాక, భక్తరామదాసు యూత్ ప్రతినిధి జెర్రిపోతుల అంజనీ ఆధ్వర్యం లోను, స్థానిక రియల్ ఎస్టేట్ పట్టణ సంఘం అధ్యక్షుడు గుండా బ్రహ్మం ఆధ్వర్యంలోను, యాదవ సంఘం ఆధ్వర్యం లోను పులిహోర, మజ్జిగ, మంచి నీరును భక్తులకు పంపిణీ చేశారు. అలాగే, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్వర్యంలో భక్తులకు మంచినీరు పంపిణీ చేసారు. అంతేకాక, నేలకొండపల్లి లోని శ్రీభీమేశ్వం ✓స్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు కూడా మహశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామం లోని వివిద శైవ, వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. దేవాలయాల ప్రాంగణాలు అంతా శివ నామస్మరణతో మారు మ్రోగిపోయాయి.



## చైర్ పర్సన్ పదవి మాదిగలకే ఇవ్వాలి..

### ఎంఆర్పీఎస్ జిల్లా బాధ్యులు కందుల బాబుమాది

***ఏదులాపురం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :***

ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి మాదిగలకే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యులు కందుల బాబుమాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం రెడ్డిపల్లిలో జరిగని ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాదిగలపై ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. మాదిగలు మొదటినుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ వస్తున్నారని, అలాంటి వారికి గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు ఒకే వర్గానికి ఇచ్చారని, జిల్లా పరిషత్, తదితర నామినేటెడ్ పదవుల్లో కూడా మాదిగలకు మొండి చేయి చూపారన్నారు. ఈసారి ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు అయినందున ఎస్సీ లోని మాదిగ వర్గానికి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖమ్మం జిల్లాలో తగిన ప్రాతినిధ్యం లేనందున ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్సీ మహిళలు నలుగురు గెలిస్తే ముగ్గురు మాదిగ కులమునకు చెందినవారే అన్నారు. 9వవార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ, ఆమె భర్త వెంకట్ నారాయణ చిన్నప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ అధికారంలో లేని సమయంలో నమ్మిన సిద్ధాంతం కోసం కొట్లాడి పార్టీ కోసం ఎంతో చెమటోడ్చి నిలిచిచారన్నారు. 17వ వార్డ్ కౌన్సిలర్ గొడ్డుగొర్ల కృష్ణకుమారి ఉన్నత విద్యావంతురాలు ఆమె భర్త గురునారాయణ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్నారన్నారు. 21వ డివిజన్ కౌన్సిలర్ కోటమర్తి సునీత ఉన్నత విద్యావంతురాలు. పేరుగాంచిన కమ్యూనిస్టు కోటలో గెలిచి తన మంచితనాన్ని నిరూపించుకుంది ఇట్లాంటి చరిత్ర గల ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి చైర్పర్సన్ పదవి ఇవ్వాలని ఇచ్చి మాదిగల పక్షాన కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. పొంగులేటి రాజకీయ జీవితంలో చాలామందిని ప్రోత్సహించారని అందులో మాదిగలు ఎక్కడ కనబడరని ఈ అవకాశాన్నైనా పేద వర్గాలైన ఈ ముగ్గురిలో ఒకరికి ఇచ్చి నేను మాదిగలకు కూడా అండగా ఉంటానని భరోసానివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాంబవ గ్రూప్ సభ్యులు పేరెల్లి శ్రీనివాస్ మరికంటి కన్నారావు, కొల్లి విద్యాసాగర్, నెమలి కిషోర్, మాతంగి అనిల్, బొబ్బిళ్ళ నాగరాజు, వెలుతురు శ్రీనివాస్, మునగాల లాల్ బాబు, బోయిన కృష్ణ, గుగ్గిళ్ళ ప్రభాకర్, ఉపేందర్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.






## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

***నేలకొండపల్లి, ఫిబ్రవరి 15:***

లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవ వేడుకలను ఆదివారం మంగాపురంతండా నందు లంబాడా గిరిజనులు అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీ మేరమ్మ తల్లి



దేవాలయం వద్ద గిరిజనులు ఆటా, పాటలతో సందడి చేశారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జయంతి వేడుకలను మంగాపురతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి ప్రారంభించి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, మోహన్ రావు, రమణ, బోడక సుదర్శన్ రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శంకరగిరితండా, అజయ్ తండా గ్రామాల్లో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కూసుమంచిలో బీజేపీ నేతల పూజలు..

***కూసుమంచి, ఫిబ్రవరి15 (ప్రభాతవార్త) :***

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూసమంచిలో



ప్రసిద్ధిగాంచిన గణపేశ్వరాలయాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, పార్టీ సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వారివెంట కూసుమంచి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి, మంద నవ్యశేఖర్ మండల బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

## వజ్ర హాస్పిటల్స్ సేవలు భేష్..

### భక్తుల ప్రసంశలు అందుకున్న ఇంటూరి నాగరాజుచౌదరి

***కూసుమంచి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) :***


మహాశివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం కూసుమంచి బస్టాండ్ సెంటర్ నుంచి, శివాలయం వరకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించిన వజ్ర హాస్పిటల్ యాజమన్యాన్ని భక్తులు ప్రశంశలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇంటూరి నాగరాజు చౌదరిని సౌకర్యం ఉపయోగించుకున్న ప్రతి భక్తుడు, భక్తురాలు కొనియాడారు. ప్రతి సంవత్సరం ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్న నాగరాజు చౌదరి సేవలు మరువలేనివన్నారు. వేసవికాలం మొదలైన సందర్భంగా ఎండలు దంచికొడుతుండడంతో భక్తుల ఇబ్బందులు మదిలో ఉంచుకుని ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి



సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, పారిశుద్ధం, త్రాగునీరు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి..
- ఖమ్మం రూరల్ మండలం తీర్దాల శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ దంపతులు

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:



పరమశివుడి ఆశీస్సులతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రార్థించారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షి స్తూ జిల్లా కలెక్టర్ తన సతీమణి మాధవి తో కలిసి ఖమ్మం రూరల్ మండలం తీర్దాల శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వామివారి చల్లని దీవెనలు భక్తులందరిపై



ఉండాలని, జిల్లాలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షి ంచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, కూడలి జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని భక్తులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దైవ దర్శనం కోసం క్యూలైన్ లో ఉన్న భక్తులకు కలెక్టర్ దంపతులు పండ్లను పంపిణీ చేశారు. స్వామి వారి దర్శనం వేగంగా జరిగే లాగ చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, వైద్యసేవలు, పరిసరాల పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ఆలయంకు వచ్చే రహదారులలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించి, స్వామి వారి శేషవస్త్రాములు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొతెగడ్డ వీరభద్రుని దర్శించుకున్న ఐటిడిఏ పిఓ, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతే పట్టి నగర్ లోని మోతే శ్రీ వీరభద్ర స్వామి వారిని ఆదివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు, సబ్ కలెక్టర్ మృనాలి శ్రేష్ట దర్శించుకున్నారు. మోతే గడ్డ శ్రీ వీరభద్ర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు, సబ్ కలెక్టర్ మృనాలి శ్రేష్ట,పిఓ దంపతుల కు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఆలయ అర్చకులు వారిచే పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చకులు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. ఇరువురి అధికారులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.అనంతరం పిఓ, సబ్ కలెక్టర్ ఓం నమశ్శివాయ నమః ఆలయ పరిసరాలు పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని అతి పేరెన్నిక గన్న గోదావరి నది మధ్యలో ఉన్న మోతే గడ్డ వీరభద్ర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ దేవస్థానమును అభివృద్ధి పరిచి ప్రతినిత్యం భక్తులు వచ్చే స్వామివారిని దర్శించుకునేలా సంబంధిత అధికారులు కృషిచేయాలని, ఈ దేవాలయము పర్యాటకులకు సరదాగా నాటు పడవలపై విహరించడానికి చాలా



అనుకూలంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి,ఎంపీవో బాలయ్య, స్థానిక సర్పంచ్ సూరమ్మ ఉప సర్పంచ్ రాధాకృష్ణ, డిటి సమ్మయ్య, ఆర్ఐ వీర్రాజు, పంచాయతీ కార్యదర్శులు సావిత్రి, నాగిరెడ్డి ,శ్రీకాంత్, మురళి, పురుషోత్త రుక్మిణి, దేవస్థానం ఈవో కృష్ణ , వీరభద్ర స్వామి దేవస్థానం పూజారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తీర్థల జాతరలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

- చేతులెత్తేసిన పోలీసులు
- ప్రజా సమస్యలు పట్టని ప్రజాప్రతినిధులు
- రోడ్లు కంకరమయం
- దుబ్బదూలితో జనం అవస్థలు
- గంటన్నర పాటు ట్రాఫిక్‌లో నరకం చూసిన జనం
- ట్రాఫిక్‌లో చిక్కుకొని ఎండ తీవ్రతకు సొమ్మ
- సిల్లి పడిపోయిన పలువురు మహిళలు, చిన్నారులు

ఖమ్మం రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:





ఖమ్మం రూరల్ మండలం తీర్థల జాతరకు జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తీర్థాల జాతరకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ జాతర చరిత్రలో కనువిని ఎరగని రీతిలో జనం భారీగా తరలిరావడంతో రోడ్లన్నీ వాహనాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. ప్రజా ప్రతినిధులకు పోలీసు అధికారులకు ముందస్తు అవగాహన లేకపోవడం అందుకు అవసరమైన పోలీస్ యంత్రాంగాన్ని ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. పోలీసు అధికారులు కనీసం ఆ పరిసరాల్లో కూడా కనిపించలేదు. ఇద్దరు ముగ్గురు ట్రాఫిక్ సిబ్బంది కొందరు హోంగార్డులు ఉన్నప్పటికీ ట్రాఫిక్ ఇరువైపులా ఎదురెదురు వాహనాలు నిలిచిపోయి వచ్చే పోయే జనం నడిచేందుకు అవకాశం లేకపోవడంతో బ్రిడ్జి పైన ఆ పరిసరాల్లో దాదాపు కిలోమీటర్ మేరా ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీస్ సిబ్బంది చేతులెత్తేసి చెట్ల కింద, షాపుల నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న టెంట్ల కింద తర్పల్ నీడన ఏమి పట్టనట్లు ఉండిపోయారు. మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండలో దాదాపు గంటన్నర పాటు ట్రాఫిక్ జామ్ లో చిక్కుకొని ఎండ తీవ్రతకుపలువురు మహిళలు, చిన్నారులు సొమ్మసిల్లి పడిపోయారు. వేలాది మంది జనం జాతరకు వస్తారని తెలిసి కూడా ప్రజాప్రతినిధులకు పదవులపై ఉన్న ధ్యాస కనీసం ప్రజలపై లేకపోవడం ట్రాఫిక్ తీవ్రతను బట్టి తెలిసిపోతుంది. ట్రాఫిక్ లో చిక్కుకొని ఎండకు ఇబ్బంది పడిన పలువురు మహిళలు షాప్నార్థాలు పెట్టి దుమ్మెత్తి పోశారు. పాలేరు ఎమ్మెల్యేలుగా పని చేసిన సంబాని చంద్రశేఖర్, సండ్ర వెంకట వీరయ్య,రామిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వంటి వారు అనేక పర్యాయాలు ఎమ్మెల్యేలుగా పనిచేసిన కాలంలో జనం ఇటువంటి తీవ్ర ఇబ్బందులు పడలేదని జనం చర్చించుకోవడం విశేషం. జాతరకు జనం భారీగా తరలి వస్తారని తెలిసి వాహనాలు కూడా భారీగానే వస్తాయని తెలిసి కూడా ముందస్తు చర్యలు తీసుకోవడంలో అధిక యంత్రాంగం విఫలమయ్యారు. పల్లెగూడెం నుంచి తీర్దాల జాతర వరకు రోడ్డు మధ్య మధ్యలో 60 ఎం ఎం కంకర, గ్రావెల్ మట్టి తోలి ఉంచడంతో వాహనాల రాకపోకలకు పెద్ద ఎత్తున దుమ్ము ధూళి లేచి ఎదుటి గా వచ్చే వాహనాలు కనిపించని దుస్థితి ఏర్పడింది. పలు ద్విచక్ర వాహనదారులు వారి కుటుంబ సభ్యులతో వెళుతున్న క్రమంలో కంకర రాళ్ల బెసికి కింద పడిపోతున్నారంటే ఈ రహదారులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. బ్రిడ్జి కింద గ్రావెల్ తో రోడ్డు మార్గాన్ని వన్ వే రూట్ గా తయారు చేసిన కూడా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో వాహనదారులను నియంత్రించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారు. దుమ్ము ధూలే లేవకుండా కనీసం రోడ్డుపైన ట్యాంకర్లతో నీళ్లు చల్లే సరైన ప్రజాప్రతినిధి లేకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారి ఇబ్బందులను పరిగణంలోకి తీసుకోలేకపోవడం విమర్శలకుత్తావిచ్చాయి. పదవులపై ఉన్న వ్యామోహం ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకుంటే బాగుండేదని జనం చర్చించుకోవడం విశేషం.



## మాజీ ఎమ్మెల్యే జీవనశైలి నేటి తరానికి ఆదర్శం

### అభినందించిన గ్రామస్తులుటేకులగూడెం సర్పంచ్

కారేపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవనశైలి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని టేకులగూడెం గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ అన్నారు. మండల పరిధిలోని టేకులగూడెం గ్రామానికి చెందిన: సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా, ఆదివారం టేకులగూడెం గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ గ్రామ పాలకవర్గం సభ్యులు స్వగ్రామంలో కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సింగరేణి మండలం, టేకులగూడెం గ్రామం గుమ్మడి నరసయ్య గారి స్వగ్రామం కావడం మా అందరికీ గర్వకారణం అన్నారు.. అటువంటి మహనీయుడు పుట్టిన ఊరిలోనే మేము కూడా పుట్టడం మా అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా నేటికీ సామాన్య రైతులా నిరాడంబరంగా జీవిస్తున్న ఆయన జీవనశైలి నేటి తరానికి ఆదర్శం" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టేకులగూడెం ఉపసర్పంచ్ బిక్కసాని భాస్కరరావు, పాలకవర్గ సభ్యులు గొగ్గల కృష్ణ, ముక్తి సుబ్బారావు, దోమల సీత, వేమూరి మిరియం, కోడెం రమణ, మూడు లలిత మరియు గ్రామ పెద్దలు పాల్గొని నరసయ్య గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మకర తోరణం బహుకరవితరణ చేసినపరిపూర్ణాచారి కుమారులు

కారేపల్లి ఫిబ్రవరి15 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి పాల్వంచ పట్టణానికి చెందిన దోనోజు పరిపూర్ణాచారి కుమారులు దేవాలయ కమిటీ సభ్యులకు మకర తోరణం తోపాటు రెండు కిరీటాలను వితరణగా అందజేశారు. శనివారం దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటా చారి, కమిటీ సభ్యులు అద్దంకి వీరభద్రాచారి, గుండోజు వీరబ్రహ్మం సమక్షంలో ఈ మకర తోరణంను స్వామివారికి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అలంకరించారు. ఈ మకర తోరణం తోపాటు రెండు కిరీటాలను 21వేల రూపాయలతో కొనుగోలు చేసి పోతులూరి వీరబ్రహ్మం గారి దేవాలయానికి అందజేయడం జరిగిందని దోనోజు పరిపూర్ణ చారి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటా చారి, అద్దంకి వీరభద్రాచారిలుమాట్లాడుతూ దేవాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## వైరా బస్టాండ్ లో భక్తులకు అన్నదాన కార్యక్రమం

వైరా టౌన్ ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి రోజున కీర్తిశేషులు నాళ్ళ పుల్లయ్య నాగరత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు సాంబశివరావు నిర్మల, దంపతులచే ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, 12 వ వార్డు నూతన కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంబశివరావు వారి నాన్నగారి పేరు మీద ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని అన్నారు. అన్ని దానాల్లో కన్నా అన్నదానం ముఖ్యమైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు, లయన్స్ సభ్యులు నూకల శ్రీనివాసరావు, నాళ్ల రమేష్ లత దంపతులు పాల్గొన్నారు.



## కల నెరవేరింది......గుట్టపైకి శాశ్వతంగా కరెంట్ : సర్పంచ్మాదరి ప్రశాంత్

నెల్లికుదురు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త

శ్రీరామగిరి ప్రజల చిరకాలవాంఛ శ్రీరామగిరి గ్రామ గుట్టపైకీ కరెంట్ సరఫరా చేసి దేవాలయం విద్యుత్ వెలుగులు వెలిగించడం ఆనే కల నెరవేరిందని గ్రామ సర్పంచ్ మాదరి ప్రశాంత్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...శ్రీరామగిరి గ్రామ ప్రజల ఆరాధ్య దైవం కాకతీయులనాటి అతిపురాతన స్వయంబుగా వెలసిన శ్రీరామలింగేశ్వర





స్వామి వారి కళ్యాణం మరియు మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం చుట్టుపక్క గ్రామాల నుండి మహాశివరాత్రి జాతరకు వేలాదిగా భక్తులు ఆ శివుని దర్శ్నన కొరకు వస్తుంటారు. కానీ శ్రీరామలింగేశ్వర కళ్యాణం మహా జాతర జరిగే చిన్నగుట్ట పైన గ్రామ ప్రజల చిరకాల కోరిక ఎన్నో ఏండ్లగా ఉన్న కరెంటు సమస్యను పరిష్కారం కోసం గౌరవ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గారి ఆదేశాలు విద్యుత్ శాఖ ఎస్సి నరేష్ చౌరవతోతొర్రూర్ డిఈ రవికుమార్, ఎడి అశోక్ , ఎఈ భార్గవి, జెఎల్ఎం శేఖర్, ఆలయాకమిటి అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, గ్రా!!మపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఈరోజు మన గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట పై కరెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామగిరి సుమన్, గ్రామ పెద్దలు బెల్లి నర్సయ్య, పోతారాజు శ్రీశేలం, ఆవుల వెంకన్న, సంద కృష్ణ, నర్సింగ అశోక్, దోనికాని మల్లయ్య, గుర్రాల నరేష్, చీమకుర్తి శ్రీనివాస్ పగిడిపెల్లి రాములు, దేశాబోయిన సాయిలు, గ్రామ పంచాయతీ సిబ్బంది రామగిరి ఉప్పలయ్య, వెంకట్ నర్సయ్య, బందు వెంకన్న, మందులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నరసింహుల పేట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి గారు తండ్రి



రాఘవేందర్ రెడ్డి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డిని రెడ్యాల గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి తండ్రి రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ నర్సింహులపేట లోక్యతండ సర్పంచులు పెదమాముల యాకయ్య రాజేందర్ నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ కౌసల్యదేపల్లి గ్రామపటి అధ్యక్షుడు చల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## కల నెరవేరింది......గుట్టపైకి శాశ్వతంగా కరెంట్ : సర్పంచ్మాదరి ప్రశాంత్

నెల్లికుదురు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త

శ్రీరామగిరి ప్రజల చిరకాలవాంఛ శ్రీరామగిరి గ్రామ గుట్టపైకీ కరెంట్ సరఫరా చేసి దేవాలయం విద్యుత్ వెలుగులు వెలిగించడం ఆనే కల నెరవేరిందని గ్రామ సర్పంచ్ మాదరి ప్రశాంత్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...శ్రీరామగిరి గ్రామ ప్రజల ఆరాధ్య దైవం కాకతీయులనాటి అతిపురాతన స్వయంబుగా వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం మరియు మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం చుట్టుపక్క గ్రామాల నుండి మహాశివరాత్రి జాతరకు వేలాదిగా భక్తులు ఆ శివుని దర్శ్నన కొరకు వస్తుంటారు. కానీ శ్రీరామలింగేశ్వర కళ్యాణం మహా జాతర జరిగే చిన్నగుట్ట పైన గ్రామ ప్రజల చిరకాల కోరిక ఎన్నో ఏండ్లగా ఉన్న కరెంటు సమస్యను పరిష్కారం కోసం గౌరవ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ గారి ఆదేశాలు విద్యుత్ శాఖ ఎస్సి నరేష్ చౌరవతోతొర్రూర్ డిఈ రవికుమార్, ఎడి అశోక్ , ఎఈ భార్గవి, జెఎల్ఎం శేఖర్, ఆలయాకమిటి అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, గ్రా!!మపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఈరోజు మన గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట పై కరెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామగిరి సుమన్, గ్రామ పెద్దలు బెల్లి నర్సయ్య, పోతారాజు శ్రీశేలం, ఆవుల వెంకన్న, సంద కృష్ణ, నర్సింగ

## శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నరసింహుల పేట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి గారు తండ్రి రాఘవేందర్ రెడ్డి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డిని రెడ్యాల గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి తండ్రి రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ నర్సింహులపేట లోక్యతండ సర్పంచులు పెదమాముల యాకయ్య రాజేందర్ నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ కౌసల్యదేపల్లి గ్రామపటి అధ్యక్షుడు చల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతర

గంగారం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గంగారం శివారులోని గుట్టపై వెలసిన గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రికి నిర్వహించే గంగమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా జరిగింది ఈ వేడుకల్లో భాగంగా గంగారం గ్రామ పెద్దమనిషి జజ్జరి రాము ఇంటి నుండి అమ్మవారి కళ్యాణానికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు పసుపు కుంకుమలను పూజారులతోపాటు గ్రామస్తులు జాతరకు వచ్చిన భక్తులు డోలి వాయిద్యాల నృత్యాల నడుమ శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుకుంటూ అమ్మవారి గుడికి తరలించారు కళ్యాణోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు